

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





ఆదివారం 2 మార్చి 2025 పేజీలు 12


## పీఎం జన ఔషధీ కేంద్రం

# పేదలకు ఓ వరం

### ఎంపీ ఈటల రాజేందర్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలు పేదలకు ఓ వరమని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మాజీ సైనికుడు, జన ఔషధీ కేంద్రాల నిర్వాహకులు గోవు రమణా రెడ్డి ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ ఎక్స్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జనఔషధీ కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ..నేటికీ పేదలకు సరైన వైద్యం, మందులు అందక పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జన ఔషధి కేంద్రాలు విరివిగా ఏర్పాటు చేయడం వల్ల ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలకు తక్కువ రేటుకు మందులు లభ్యమవుతున్నాయని ఈ ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కు తుందని ఆయన కొనియాడారు. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధీ పరియోజన స్కీమ్‌ను మిగతా 2లో

## శ్రీకృష్ణా నగర్‌ని వదలని

# డ్రైనేజీ కష్టాలు

- మరో చోట డ్రైనేజీ లీక్
- వరదలా పారుతున్న డ్రైనేజీ నీరు
- పట్టించుకోండయ్య అని మొరపెట్టుకుంటున్న ప్రజలు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీ కృష్ణ నగర్ ప్రజలకు డ్రైనేజీ కష్టాలనుంచి బయటకు వచ్చే మార్గం కనబడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 3-4 రోజులుగా మురుగు నీటి ప్రవాహం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. శనివారం ఉదయం కూడా మరో డ్రైనేజీ పొంగడం తో ఏరులా డ్రైనేజీ నీరు రోడ్డుపై ప్రవహించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకృాష్ణ నగర్ హనుమాన్ ఆలయం సమీపంలో లో గత 3-4 రోజులుగా డ్రైనేజీ పొంగి, రోడ్ పై మురుగు నీరు పారడం తో రోడ్ అంతా దుర్వాసన మురుగు నీటి మయం అయ్యింది. అధికారుల పర్యవేక్షణ లోపమే దీనికి కారణం అని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కరించాలని, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చెయ్యాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# పార్కుల అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రతి పార్కు అభివృద్ధికి కృషి చేస్తానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఆయన అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్, రాజీవ్‌గాంధీ నగర్ ప్రాంతాల్లో పార్కులను ఎమ్మెల్యే మాధవరం, స్థానిక కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ కలిసి పరిశీలించారు. గాయత్రీ నగర్‌లోని ఇండోర్ షటిల్ కోర్టు స్టేడియంను పరిశీలించి స్థానిక ప్రజలు, క్రీడాకారుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్టేడియం ఫ్లోరింగ్, పుడ్ రిపేర్ చేయించాలని, వాకింగ్ ట్రాక్ నిర్మించాలని, బోర్ వేయించాలని, వాచ్‌మేన్ రూమ్ నిర్మించాలని, బాత్ రూమ్స్ నిర్మించాలని మంచినీటి కనెక్షన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే వర్షం వచ్చినప్పుడు స్టేడియం పైకప్పు నుంచి వర్షపు నీరు కురుస్తుందని తెలిపారు. మహిళలు మంచి నీటి సరఫరా మిగతా 2లో

## భారత రాజ్యాంగ రక్షణ

# ప్రతి ఒక్కరి బాధ్యత

### ఎమ్మెల్యే వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బిఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం భారత రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 129 సూరారం డివిజన్ సాయిబాబా నగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో జై భీమ్ మహాసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మిగతా 2లో

# ఆఫీసర్స్ కాలనీలో పార్క్ అభివృద్ధికి 15 లక్షలు మంజూరు

● కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి కాలనీ వాసుల కృతజ్ఞతలు ● పార్క్‌లో బోరు బావి తవ్వకాన్ని ప్రారంభించిన కార్పోరేటర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో 15 లక్షల రూపాయల నిధులతో వాకింగ్ ట్రాక్, వాటర్ బోర్, చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్‌మెంట్స్‌తో అభివృద్ధి చేస్తున్న పార్క్ లో శనివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కొబ్బరికాయ కొట్టి వాటర్‌బోర్‌ను ప్రారంభించారు. 15 లక్షల రూపాయల తో పార్కు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించడంలో సహకరించి కృషి చేసిన కార్పోరేటర్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ దశల వారిగా కాలనీలోని సమస్యలను దశల వారిగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్కు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బాలాజీ, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, పవిత్ర, ప్రధాన కార్యదర్శి మహేష్ గుప్తా, జాయింట్ సెక్రటరీ యాదగిరి, రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్, ట్రెజరర్ రఘుపతిరెడ్డి, అడ్వైజర్ మోహన్‌రెడ్డి, పిఆర్ఓ శ్రీనివాస్‌రావు, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, మహేష్‌గౌడ్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం జన ఔషధీ కేంద్రం పేదలకు ఓ వరం

**మొదటి పేజి తరువాయి :** ప్రవేశ పెట్టడం ద్వారా దేశమంత టా దాదావు 14600 పైగా భారతీయ జన ఔషధీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. అనేక రాష్ట్రాలలో, అనేక జిల్లాల లోని, అనేక ప్రాంతాలలో ఈ కేంద్రాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. మందులకు అత్యధికంగా డబ్బులు ఖర్చులు చేయలేని వాళ్లకి ఇది ఒక బ్రహ్మాండమైన అవకాశమన్నారు. ఈ కేంద్రంలో మార్కెట్ ధరల కన్నా 50 నుండి 90 శాతం తక్కువ ధరలకే మెరుగైన మందులు లభ్యమవుతా యని చెప్పారు. ఈ కేంద్రాలలో బీపీ, షుగర్, కిడ్నీ, క్యాన్సర్, ఇతర అనేక రకాలైన జబ్బుల కు నాణ్యమైన మందులు దొరుకుతాయన్నా రు. గర్భిణీ స్త్రీలకు పోషక సంబంధిత పౌడర్స్, టానికులు, సానిటరీ పాడ్స్ ఒక్క రూపాయికి ఒక్క ఫ్యాడ్ లభ్యమవుతున్నాయని తెలిపా రు. ఈ పీఎం బిజెపి ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన స్కీమ్ ను ప్రజలం దరికీ అందేలా చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకు వచ్చిన ప్రధానమంత్రి భారతీ య జన ఔషధ్ పరి యోజన స్కీంలో భాగం గా ఈ జన ఔషధీ కేంద్రాలు విస్తృఎతంగా ఏర్పాటు చేసి ప్రతి ప్రాంతంలో ప్రతి ఒక్కరికి మందులు అందుబాటులోకి తీసుకు రావా లని ఉద్దేశ్యంతో విశేషంగా కృఎషి చేస్తున్న నిర్వాహకులు గోవు రమణారెడ్డి సేవలను ఎంపీ రాజేందర్ ప్రత్యేకంగా కొనియా డారు. ఈ సందర్భంగా గోవు రమణారెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్ ని శాలువా, మోమెంట్ తో ఘనంగా సత్కరించి కృఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెలెన్ కెల్లర్ విద్యా సంస్థ ల యజమాని ఉమర్ ఖాన్, కార్పొరేటర్లు కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, శ్రవణ్ కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీకే మహేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఆర్ కె శ్రీనివాస్, డాక్టర్ నర్సింహా గౌడ్, ప్రసన్న కుమారి, 136 డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎల్.ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

## షేక్‌పేట్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో రాత్రి బస చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః షేక్‌పేట్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల,జూనియర్ కళాశాలలో శుక్రవారం రాత్రి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బస చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి, ఇంటర్మీడియేట్ విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు అంటే భయంవీడి పట్టుదలతో చదివి మెరుగైన ఫలితాలను సాధించి,తల్లిదండ్రులకు,తమ సొంత ఊరికి,ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడంవల్ల మంచి ఫలితాలు సాధించవచ్చని,తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. గత సంవత్సరంలాగానే పదవ తరగతి,ఇంటర్మీడియేట్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతను సాధించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతోకల్సి రాత్రి బస చేశారు. దీంతోపాటు నిద్రించే సమయంలోకూడ విద్యార్థులతో మాట్లాడుతూ భయం వీడాలని, పరీక్షల సమయంలో మానసిక ఆందోళనకు గురికావద్దని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాసి,లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అందుకున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం,వసతిసదుపాయాలు,విద్యా బోధన, రోజువారి దిన చర్య,మెనూ తదితర వివరాలను పాఠశాల ప్రిన్సిపాల్‌ను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. బాలస్వామి,అధ్యాపకులు వి. పాండు, వెంకట నారాయణ,త్రిపాఠి,రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా ప్రతి సమస్యను పరిష్కరిస్తాం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అన్ని డివిజన్ల అభివృఎద్ధికి కృఎషి చేస్తానని, దశలవారీగా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గంలోని పలు డివిజన్ నాయకులు, ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## కొలన్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృఎహకల్పలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి, నల్ల పోచమ్మ దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలను ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అలాగే అన్నదాన మహోత్సవం కూడా ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాలు విజయవంతం కావడంతో సహకరించిన కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దేవాలయ కమిటీ సభ్యులు కృఎతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పితాని శ్రీనివాసరావు, కమిటీ ప్రతినిధులు రామ్ చందర్ నాయక్, బాలకృఎష్ణ, రమణ, శివ నాగరాజు యాదవ్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతోనే అభివృద్ధి

–కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చొరవతోనే డివిజనులో అభివృఎద్ధి సాధ్యమవుతోందని కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి అన్నారు.సనత్ నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్టీ 1నుంచి50 వరకు రూ.32లక్షలతో,రవీందర్ నగర్ కాలనీలో రూ.14లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆమె శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజనులో శరవేగంగా అభివృఎద్ధి పనులు జరుగుతున్నాయంటే అందుకు మాజీ మంత్రి,ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కారణమని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే సహకారంతో ప్రజలకు మరింత మెరుగైన మౌలిక వసతులను కల్పించేందుకు మరిన్ని అభివృఎద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,పద్రాన కార్యదర్శి ఫాజిల్,అధికారులు ఏఈ జమీల్ పాషా,డబ్ల్యూఐ భాస్కర్,రవీంద్రనగర్ కాలనీ ప్రెసిడెంట్ విజయ్ సింగ్,వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్,జనరల్ సెక్రటరీ రమణ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర రావు,అడ్వైజర్లు రామిరెడ్డిసత్యనారాయణ, సాంబశివరావు,ఎస్ఆర్టీ కాలనీవాసులు మనోజ్,శ్రీనివాస్,టిటు పటేల్,నందు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మిర్జా ఖలీల్ బేగ్,పుట్టల మోహన్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధికి కృషి



**మొదటి పేజి తరువాయి :** తక్కువ సమయం వస్తుందని తెలపగా వెంటనే సంబంధిత అధికారులపు పిలిపించి సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే సున్నం చెరువు పార్కు వద్ద మొక్కల సంరక్షణ కొరకు నీరు పోయడానికి బోర్‌వేయించి నీటి సంపును ఏర్పాటు చేయాలని కోరారు. పార్కులో లైట్లు ఏర్పాటు చేయాలని, వాకింగ్ ట్రాక్ వెంబడి కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రాజీవ్‌గాంధీ నగర్‌లోని పార్కును పరిశీలించారు. పార్క్ ప్రహరీగోడకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు డిఇ శంకర్, ఎఇ రంజిత్, జలమండలి అధికారులు డిజిఎమ్ శివ, మేనేజర్‌లు అన్వేత్, అబ్దుల్ జాకీ, యుబిడి మేనేజర్ విజయ రాణి, ఆర్టికల్చర్ అసిస్టెంట్ శ్రవణ్, ఎస్‌పిఆర్ సురేష్, డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, కో–ఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, జాహెద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్, సంపత్‌రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, సయ్యద్ రియాజ్, మీర్జా అస్లాంబేగ్, సలావుద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ రాజు, బ్రహ్మ, నరసింహరెడ్డి, విష్ణు, రాము యాదవ్, ఇస్మాయిల్, అబ్దుల్ హమీద్, కృష్ణారెడ్డి, సంజీవ, మాధవాచారి, షేక్ సుభాన్, టీవీఎస్ రాజు, నూర్ ఖాన్, ఖదీర్, శివ, మల్లేష్, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, ముత్యాల దుర్గ, సన్నజాజుల లక్ష్మి, మణెమ్మ, పర్వీన్, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**మొదటి పేజి తరువాయి :** బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే నేడు స్వతంత్ర భారతావనిలో ప్రతి ఒక్కరూ తమ హక్కులను సాధించుకోగలుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, రావుల శేషగిరి, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, తెరాస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, జై భీమ్ మహాసేన రాష్ట్ర అధ్యక్షులు గట్టు అశోక్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, మహాసేన సభ్యులు డాక్టర్ అవిజే జేమ్స్, అమర్ బాబు, ఆర్. సిద్దయ్య, మద్దెల సత్యనారాయణ, ఐలయ్య గౌడ్, జె. బాలరాజ్, దానయ్య, మన్నె సత్తయ్య, బాలస్వామి, యేసు రత్నం, యాదయ్య, బాలస్వామి, రాములు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేతను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి : కిరణ్మయి అలివేలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత వస్త్ర ప్రదర్శన మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటిఫుల్ వ్యవస్థాపకురాలు కిరణ్మయి అలివేలు

## కళింగలో హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత వస్త్ర ప్రదర్శన షురూ

శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలులో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు.భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని కిరణ్మయి అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని, ప్రతి ఒక్కరు చేనేతకారులను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ, ఈ నెల 5వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృాఎందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా...

## ఘనంగా మై స్కూల్ ఇటలీ కార్పేడియం ఉత్సవాలు




హైదరాబాద్, మేజర్ న్యూస్: మై స్కూల్ ఇటలి వార్షికోత్సవ వేడుకలు నోవాటెల్ హోటల్లో శనివారం ఘనంగా జరిగాయి. కార్పేడియం పేరుతో నిర్వహించిన ఈ వేడుకలు నగరంలోని పలు శాఖలకు చెందిన చిన్నారులు చిట్టి పొట్టి దుస్తులు ధరించి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐటీ శాఖ కార్యదర్శి జయేష్ రంజన్ పాల్గొని చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా మైస్కూల్ ఇటలి వ్యవస్థాపకురాలు అపర్ణ వల్లూరి మాట్లాడుతూ యూరోపియన్ దేశాలకు చెందిన న్యూరో సైన్స్ బేస్డ్ స్టడీని తాము చిన్నారులకు నేర్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ చైర్మన్ ప్రసాద్ గారపాటి, సీవో ఎంఎన్ఆర్ గుప్తా, డాక్టర్ పీటర్, ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ చిన్నబాబు, ఇటాలియన్ ఎంబసీ ప్రతినిధి పెగ్గి ఫ్రెంచ్, దిలీప్ ఆచార్య, బ్రిజేష్ చౌహాన్, వెంకటమణ తదితరులు పాల్గొన్నారు.

# బ్రెజిల్ లెజెండ్స్ వెర్సస్ ఇండియా ఆల్ స్టార్స్ ఫుట్బాల్ మ్యాచ్


## బుక్ మై షోలో ఈనెల 2వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి.

హైదరాబాద్, మేజర్ న్యూస్: బ్రెజిల్ లెజెండ్స్ వెర్సస్ ఇండియా ఆల్ స్టార్స్ మ్యాచ్ టికెట్ విక్రయాలు ఈనెల 2వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుంచి ప్రారంభం కానున్నాయని ఫుట్బాల్ ప్లస్ అకాడమీ, ఫుట్బాల్+ సమ్మిట్ వ్యవస్థాపకుడు డేవిడ్ ఆనంద్ తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక మ్యాచ్ మార్చి 30, 2025 రాత్ర ఏడు గంటలకు చెన్నైలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనుందన్నారు. భారతదేశంలో తొలిసారి 2002 ఫిఫా వరల్డ్ కప్ గెలిచిన బ్రెజిల్ లెజెండ్స్ స్క్వాడ్ – రోనాల్డినియో, కాఫూ, రివాల్డో, కోచ్ డుంగా నేతృత్వంలోని ఆటగాళ్లు.. ఇండియా ఆల్ స్టార్స్ జట్టుతో పోటీ పడతారన్నారు. ప్రసిద్ధ కోచ్ ప్రసాంత్ బెనర్జీ నాయకత్వంలో ఈ జట్టు చారిత్రక మ్యాచ్ ఆడనుందన్నారు. ఈ జట్టులో రోనాల్డినియో, రివాల్డో, కాఫూ, గిల్బర్టో సిల్వా, ఎడ్మిల్సన్, క్లెబర్సన్, రికార్డో రికార్డో ఒలివెరా, కాకాపా, కామండుకాయ, ఎలివెల్టన్, పౌలో సెర్జియో, హ్యారెల్యో గోమెస్, డియెగో గిల్, జోర్జిన్హో అమరాల్, లూసియో, అలెక్స్ ఫెరో, జూనియర్, జోవన్ని, విఓలా, మార్సెలో ఉన్నారన్నారు. ఇండియా ఆల్-స్టార్స్ జట్టులో మెహతాబ్ హొస్సేన్, అల్విటో డికున్హా, సయ్యద్ రహీం నబీ, సుభాషిష్ రాయ్ చౌదరి, మెహరాజుద్దీన్ వాడూ, షణ్ముగం వెంకటేష్, అర్ణబ్ మండల్, మహేష్ గవ్లి తదితరులు కలరన్నారు. ప్రపంచ ఛాంపియన్లు భారతీయ ఫుట్బాల్ దిగ్గజాలతో పోటీపడుతున్న అరుదైన క్షణాన్ని ప్రత్యక్షంగా వీక్షించ వచ్చన్నారు. జవహర్లాల్ నెహ్రూ స్టేడియం చెన్నై భారత దేశంలోని అత్యంత ప్రఖ్యాత ఫుట్బాల్ మైదానం అన్నారు. ఫిఫా వరల్డ్ కప్ గెలిచిన బ్రెజిల్ ఆటగాళ్లను ప్రత్యక్షంగా చూడటానికి భారతీయ ఫుట్బాల్ అభిమానులకు లభించిన అరుదైన అవకాశం అన్నారు. ఇది భారతీయ ఫుట్బాల్కు గొప్ప మైలురాయి అన్నారు. ఈ సందర్భంగా రివాల్డో (బ్రెజిల్ 2002 ఫిఫా వరల్డ్ కప్ విజేత, బార్సిలోనా లెజెండ్) మాట్లాడుతూ మార్చి 30న నేను మీ అందరితో కలిసి ప్రత్యేక క్షణాలను పంచుకోవడానికి వస్తున్నానన్నారు. ఇది అద్భుతమైన అనుభవంగా మారబోతుందన్నారు. మీ అందరిని త్వరలో కలుసుకోవాలని ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని పేర్కొన్నారు.



జూబ్లీహిల్స్ బీజేపీ శ్రేణులు కాశి, ప్రయాగ్రాజ్, అయోధ్య.పుణ్య క్షేత్రాలని ముగించుకుని తిరిగి రావటం జరిగిందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి చెన్ను స్వప్న అన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు హరి గౌడ్, వివిధ నాయకులు వారి బంధువులు స్నేహితులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్





బీజేపీ జూబ్లీహిల్స్ నాయకులు ప్రేమ్కుమార్ ఆధ్వర్యం లో మాజీ ఎంపీ బి బి పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు స్థానికులు శనివారం వాటర్ బాటిల్స్ అందజేశారు. అల్విన్ కాలనీ నివాసి సంతోష్ కుమారుని పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ఇచ్చారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బాటిల్స్ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘునాథ్ రెడ్డి, వెంకట్, సురేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో జాతీయ సైన్సు దినోత్సవం




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని అన్ని సైన్స్ శాఖలు సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు హాజరై మాట్లాడుతూ ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తులలో సర్ సివి రామన్ అగ్రగన్యుడు అని కొనియాడారు. యువత అందరూ సైన్స్ ప్రాముఖ్యతను తెలుసుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, వివిధ సైన్స్ విభాగాల అధ్యక్షులు డాక్టర్ అవేష్ మోహివుద్దీన్, డాక్టర్ యాదగిరి, డాక్టర్ బాల నరసింహ, అధ్యాపకులు డాక్టర్ శేఖర్, మధు, నక్క నరసింహ, డాక్టర్ బకరం నరసింహా, డాక్టర్ దుర్గా ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 01): ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు తెలంగాణ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఎంఎస్పీ అధ్యక్షుడు రావుగల్ల బాబు ఆదేశాల మేరకు శనివారం కందుకూరు మండల కేంద్రంలో ఎంఆర్పీఎస్ అధ్యక్షులు, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు గానుగుపేట జంగయ్య ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు నివాళ్లర్పించారు.

IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT : AT : HAYATHNAGAR
O.S.NO. 160 OF 2025
BETWEEN:
1. Polishetty Yadamma W/o. Late Guruvaiah, aged about 60 years, R/o. Plot No.333/A, Green Park Colony, Karmanghat, Saroornagar, R.R.District. 2. Polishetty Malleshwari D/o. Late Guruvaiah, R/o. Plot No.46/A, Road No.8, Thapovan Colony, Lingojiguda, Saroornagar, Rangareddy District - 500 035. 3. Polishetty Yadagiri S/o. Late Guruvaiah, R/o. Plot No.A/333/1, Road No.6, Green Park Colony, Saroornagar, K.V. Rangareddy - 500 035. 4. Polishetty Santhosh Kumar S/o. Late Guruvaiah, R/o. H.No.8-8-281/A/333/1, Road No.6, Sreeram Nagar Colony, Karamnghat, Green Park Colony, Saroornagar, K.V. Rangareddy - 500 035. 5. Sakilam Swathi W/o. S.Venu Kumar, D/o. Late Guruvaiah, R/o. H.No.12-11-883, Warasiguda, Sitaphalmandi, Secunderabad - 500 061. ... Plaintiffs
AND
The Tahsildar, Saroornagar Mandal, Ranga Reddy District. & another ...Defendants
To,
ALL CONCERNED
Please take notice ALL CONCERNED that the above said Plaintiffs filed the above suit praying the above Hon'ble Court to declare plaintiffs as the only legal heirs of Late Polishetty Guruvaiah S/o. Late Yadaiah in respect of the Suit Schedule Property.
If any person[s] has got any objection to the above said suit claim they may appear before the above Honorable Court on 28-03-2025 at 10.30 A.M. either in person or through duly constituted attorney, failing which the matter shall be decided in accordance with law.
SCHEDULE PROPERTY
All that the piece and parcel of the open land bearing Plot No.39 admeasuring 200 Sq.Yds., or its equivalent to 167.23 Sq.Mtrs., in Sy.Nos.240, 241 & 242 of Annapuran Colony Phase-II, situated at Kammaguda H/o. Turkayamjal Village, Hayathnagar Revenue Mandal, R.R.District under Ragannaguda Grampanchayath, Under Registration Sub District, Hyderabad East and bounded on East : Plot No.40, West : Plot No.38, North : Plot No.50, South : 20' Wide Road
[BY ORDER OF THE HON'BLE COURT]
Sd/- M/S MITTAPALLY SRINIVAS ADVOCATE, Chamber No: 205, 2-41, Sai Nagar, Chaitanyapuri, Hyderabad. Ph: 8328586045, [COUNSEL FOR THE PLAINTIFFS]

# వ్యక్తి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆఫీస్‌కని వెళ్లిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ డిఫెన్స్ కాలనీకి చెందిన మలిపెద్ది అనురాగ్ రెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. గత నెల 26న ఇంటి నుండి మాధాపూర్‌లోని ఆఫీస్‌కు బైక్‌పై వెళ్లాడు. వెళ్లేటప్పుడు అక్కడే పీజీ హాస్టల్‌లో ఉండి మరుసటి రోజు వస్తానని చెప్పి వెళ్లాడు. ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. ఆఫీస్ వద్ద, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. అనురాగ్‌రెడ్డి తండ్రి శివశంకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# జీ స్కూల్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రుల ధర్నా

హయత్ నగర్, మేజర్ న్యూస్: అన్‌మగల్ హయత్ నగర్ లో ఉన్న జీ స్కూల్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం ధర్నా నిర్వహించారు. ఒకేసారి 30 నుండి 50 శాతం వరకు పెంచిన స్కూల్ ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. స్కూల్ యాజమాన్యం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. తల్లిదండ్రులు చేస్తున్న ధర్నాను యాజమాన్యం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, రాబోయే రోజుల్లో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు సహకరించండి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు సహకరించాలని జర్నలిస్టు కాలనీ వాసులు కొలను హనుమంత్ రెడ్డిని కలిసిన కోరారు. శనివారం జర్నలిస్టు కాలనీ వాసులు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా నిజాంపేట జర్నలిస్టు కాలనీలో స్థానికుల సామాజిక అవసరాల కొరకు స్థలం కేటాయింపుపై సహకరించాలని అభ్యర్థించారు. 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలైన జర్నలిస్టులకు ఇందిరమ్మ పథకం కింద స్థలాలను కేటాయించిందని అందులో జర్నలిస్టులు నివాసాలు ఏర్పరచుకొని నివసిస్తున్నారని వివరించారు. నివాస స్థలాలను ఇచ్చిన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం స్థానికుల సామాజిక అవసరాల నిమిత్తం స్థలాన్ని కేటాయించకపోవడంతో స్థానికుల అవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే సహాయం చేస్తుందని వివరించారు. 2007లో అప్పటి వైఎస్ ప్రభుత్వం నిరుపేదలైన జర్నలిస్టులకు కాలనీ ఏర్పాటు కొరకు కృషిచేసిందని తెలిపారు. జర్నలిస్టు కాలనీ వాసుల అభ్యర్థన మేరకు అధికారులను సంప్రదించి కాలనీవాసులకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కాలనీ ఫౌండర్ అధ్యక్షులు అస్కాన్ని మారుతి సాగర్, అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్, ఎం దేవేందర్, ఎం జీతయ్య, ఏ గోవిందరావు, పి శ్రీనివాసరావు, కే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో సమస్యలను పరిష్కరిస్తా

## –మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సహకారంతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి అన్నారు.బికెగూడలోని ముస్లిం నివాసితుల వినతి మేరకు వారి బస్తీని ఆమె శనివారం సందర్శించారు.కాలుష్యం,వీధి లైట్లు సరిగ్గా వెలగకపోవడం,పారిశుద్ధ్యం,నీటి సమస్య వంటి వాటిని స్థానికుల ద్వారా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శేషుకుమారి మాట్లాడుతూ విషయాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు తెలియజేస్తామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో వీలైనంత త్వరగా వాటికి పరిష్కారం చూపిస్తానని హామీనిచ్చారు.రంజాన్ మాసంలో ముస్లింలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించేలా చొరవ తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు నసీరుద్దీన్ ఖాద్రీ, అంజాద్,బిఆర్ఎస్ నాయకులు అశోక్ యాదవ్,హనుమంత రావు,కూతురు నరసింహ,బలరాం,రాజు,లక్ష్మి,శ్రీలక్ష్మి,మహిళలు,బస్తీవాసులు తదితరులున్నారు.

# చిన్నారి ఇషాన్ భూమేష్‌ను అభినందించిన ఎమ్మెల్యే వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ప్రతిభ కనబరిచిన చిన్నారి ఇషాన్ భూమేష్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అభినందించారు. 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ కు చెందిన భూమేష్, శ్రావ్యల కుమారుడు ఇషాన్ భూమేష్ సంవత్సరం వయసులోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం పొంది ఔరా అనిపించాడు. శనివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని వారు కలిశారు. ఈ సంధర్భంగా 26 ప్రపంచ దేశాల జాతీయ పతాకాలు, 26 రకాల పక్షులు, 18 రకాల పండ్లు, 22 రకాల కూరగాయలు, 11 రంగులు, 27 రకాల జంతువులు, 21 రకాల వాహనాల గుర్తింపుతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ప్రతిభ కనబరిచిన చిన్నారి ఇషాన్ భూమేష్ ను అయన అభినందించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ కలలను పిల్లలపై రుద్దకుండా, పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించినట్లయితే వారు విశేష ప్రతిభ కనబరచడంతో పాటు ఎన్నో అద్భుతాలను సృష్టిస్తారని అన్నారు.

# కష్టపడి పనిచేస్తే గుర్తింపు



హయత్ నగర్, మేజర్ న్యూస్: కష్టపడి పనిచేస్తే గుర్తింపు వస్తుందని డిప్యూటీ రీజినల్ మేనేజర్ జగన్ అన్నారు. శనివారం హయత్ నగర్ డిపో -1 లో డిపో మేనేజర్ విజయ్ అధ్యక్షతన జనవరి నెల ఉత్తమ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించగా జగన్ ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సహాయ మేనేజర్లు విజయకుమారి, సత్తయ్య పాల్గొన్నారు.

# జస్టిస్ శామీమ్ అక్తర్ కమిషన్ వర్గీకరణ, నివేదిక ను రద్దు చేయాలి

## మాలమహానాడు, జాతీయ అధ్యక్షులు. డా. వి ఎల్ రాజు



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఎస్సి జాబితా లోని 58 కులాకు అన్యాయం చేసి, మాదిగలకు ప్రయోజనం చేకూర్చే జస్టిస్. షమీమ్ అక్తేర్ నివేదికను రద్దు చేయాలనీ, వర్గీకరణ బిల్లును బిజెపి, రేవంత్ రెడ్డి, మనువాది మంద కృష్ణ, ఆర్ ఎస్ ఎస్ చేసిన కుట్ర అని ఆయన ఆరోపించారు. మంద కృష్ణ చేస్తున్న ఉద్యమం దళిత జాతి సమాధి ఉద్యమమని, విరుచుకు పడ్డారు. మార్చి నెలలో ప్రవేశపెట్టడానికి చేస్తున్న వర్గీకరణ బిల్లు ప్రయత్నం తక్షణమే ప్రభుత్వం మానుకోవాలని, వి. ఎల్. రాజు, గౌరవ అధ్యక్షులు, సుప్రీం కోర్ట్ న్యాయవాది, వడ్లమూరి కృష్ణ స్వరూప్, డిమాండ్ చేశారు. శనివారం డా. బి ఆర్. అంబెడ్కర్ విగ్రహం వద్ద వారు మాట్లాడుతూ, రాష్ట్రం లో రాజ్యాంగం నిభంధనలను దిక్కరించి వర్గీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఓటు బ్యాంకు వర్గీకరణ రాజకీయాలను అడ్డుకోవాలని, 338ఆర్టికల్, క్లాజ్ 9 దిక్కరించి వర్గీకరణ చేపడుతున్న కాంగ్రెస్ చర్యలు రాజ్యాంగ విరుద్ధమన్నారు. భారత రాష్ట్ర పతి కి సిపార్సు చేయాలనీ, ఎస్సికమిషన్ ను కోరినట్లు వారు తెలిపారు. న్యాయ పోరాటం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ వర్గీకరణ చర్యలకు వ్యతిరేకంగా, రాష్ట్ర వ్యాప్తంగా నిరసన, ఆందోళనా కార్యక్రమాలు చేపట్టాలని పిలువు నీచ్చారు. ఎస్సి రిజర్వేషన్ ల శాతాన్ని 15నుండి, 20 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర లో 12వేల బ్యాక్ లాగ్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయాలని, ఎస్సి, ఎస్టీ ల సమగ్రాభి వృద్ధికి ఉద్దేశించిన సబ్ ప్లాన్ నిధులను తక్షణమే విడుదల చేయాలనీ వారు డిమాండ్ చేశారు. సమావేశం లో ఎస్సి ఎస్టీ రిజర్వేషన్ వ్యతిరేక పోరాట సమితి, జాతీయ కొ చైర్మన్, పబ్బతి శ్రీ కృష్ణ, డి బి పి, రాష్ట్ర, ప్రధాన కార్యదర్శి, షేక్ భాషా మాలమహానాడు జాతీయ, ఉపాధ్యక్షులు, వల్లం సురేష్, తెలంగాణ బేగరి సంక్షేమ సంఘం అధ్యక్షులు, పి. సు చెందర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దిల్ సుక్ నగర్ నారాయణ పాఠశాలలో ప్రీ-ప్రైమరీ నుండి హై స్కూల్ వరకు విద్యార్థులు సరదాగా . శాస్త్రవేత్తల వలె .సైన్స్ తో ప్రయోగాలు చేశారు కొత్త అవిష్కరణల ద్వారా పాఠశాల విద్యార్థులు సైన్స్ మరింత వివరంగా ప్రయోగాత్మకలుగా. ల్యాబ్ ప్రయోగాలు, పరిశీలన ప్రాజెక్టు జాతీయ సైన్స్ లో భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం లో లోతుగా ప్రయోగాలు చేయడంలో సహకరిస్తాయి ఈ కార్యక్రమానికి జిఎం గోపాల్ రెడ్డి,ఏజీఎం హేమాంబర్, అరేయ్ఆర్ ఐ రవి ప్రసాద్, ఆర్ మరియు డి హెడ్ శివరంజని, మహేశ్వరి, , మినా. కోఆర్డినేటర్ శరత్ బాబు, గాయత్రి, శిరీష మరియు పాఠనాలు పిన్సిపాల్, కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్స్ సౌమ్య, . హాసిని, ఏ డి అశోక్ కుమార్ కొండా , కొండా, ఇంచార్జ లు విజయ లక్ష్మి, అఫ్జల్ పాల్గొన్నారు,

# జలమండలిలో 12 మంది ఉద్యోగులు పదవీ విరమణ

## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు తెలిపిన ఈడి మయాంక్ మెట్టల్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): పదవీ విరమణ చేసేవారు.. తర్వాత సమయాన్ని ఆహ్లాదంగా గడపాలని ఈడీ మయాంక్ మిట్టల్ అన్నారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదవీ విమరణ పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం జీవితం ఆనందంగా, సంతోషంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. జలమండలి పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 12 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరిలో ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామితో పాటు పలు స్థాయుల్లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు. వీరందరిని జలమండలి అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్-1 అమరేందర్ రెడ్డి, పీ అండ్ ఏ సీజీఎం మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో ఏఐ విప్లవాన్ని నడిపిస్తున్న హైపర్లీప్ ఏఐ

## ఐటీ మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ




హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్లో జరిగిన ఎఫ్టీసీసీఐ వాణిజ్య ప్రదర్శనలో, తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారు స్థానిక స్టార్టప్ హైపర్లీప్ ఏఐ ని ప్రత్యేకంగా గుర్తించారు. ఈ కంపెనీ ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని చిన్న మధ్యతరహా వ్యాపారాలకు అందుబాటులోకి తెస్తోంది. హైపర్లీప్ ఏఐ వ్యవస్థాపకుడు, సీఈఓ గోపి కృష్ణ మాట్లాడుతూ, మా లక్ష్యం – ఏఐ సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాలను మార్చివేస్తున్న ఈ సమయంలో, ఇది కేవలం పెద్ద కంపెనీలకే కాకుండా చిన్న వ్యాపారాలకు కూడా అందుబాటులో ఉండాలి. హైపర్లీప్ ఏఐ ద్వారా వ్యాపారాలు వారి ఏఐ అవసరాలను గంటల్లో, నెలల్లో కాకుండా నెరవేర్చుకోవచ్చు, అని తెలిపారు. శ్రీధర్ బాబు హైపర్లీప్ ఏఐ బూత్ను సందర్శించి, వివిధ ఏఐ సామర్థ్యాల ప్రదర్శనను వీక్షించారు. వారి ప్లాట్ఫామ్ నాలుగు ప్రధాన ఉత్పత్తులను అందిస్తుంది: 1. టూల్స్: వ్యాపారాలు కంటెంట్ జెనరేషన్, డాక్యుమెంట్ సమరైజేషన్ వంటి సాధారణ పనులను ఆటోమేట్ చేయడానికి 500+ ముందే తయారు చేసిన ఏఐ టూల్స్2. అసిస్టెంట్స్: కంపెనీలు వారి బ్రాండాల కోసం 150+ ఏఐ-ఆధారిత అసిస్టెంట్లు వారి శిక్షణ, ఉత్పాదకత కోసం3. చాట్బాట్లు: వెబ్సైట్లపై లీడ్ జెనరేషన్, కస్టమర్ సపోర్ట్ కోసం ఏఐ-ఆధారిత చాట్బాట్లు. గోపి కృష్ణ మరింత మాట్లాడుతూ భారతదేశంలో, ముఖ్యంగా తెలంగాణలో, మేము చాలా వ్యాపార అవకాశాలు చూస్తున్నాము. మా లక్ష్యం విద్య, రియల్ ఎస్టేట్, వాణిజ్యం మరియు వివిధ వ్యాపార సేవల వంటి రంగాలలో వ్యాపారాలకు సహాయం చేయడం. కంపెనీ నుండి వచ్చిన సమాచారం ప్రకారం, హైపర్లీప్ ఇప్పటికే వివిధ రంగాలలో అనేక కస్టమర్లను కలిగి ఉంది, ముఖ్యంగా విద్య సంస్థలు, రియల్ ఎస్టేట్ కంపెనీలు మరియు వృత్తిపరమైన సేవల సంస్థలు. వారి ప్లాట్ఫాం కంపెనీలకు మానవ మధ్యవర్తిత్వం లేకుండా లీడ్ జెనరేషన్, కస్టమర్ సపోర్ట్ మరియు కంటెంట్ క్రియేషన్ వంటి రొటీన్ పనులను ఆటోమేట్ చేయడానికి అనుమతిస్తుంది.

# గౌతమ మోడల్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్







హైదరాబాద్, మేజర్ న్యూస్: గౌతమ మోడల్ స్కూల్‌లో సర్.సి. వి.రామన్ పుట్టిన రోజు సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహిం చారు. దీనికి ముఖ్య అతి థిగా మిలటర్ హాస్పిటల్ హెచ్ఓండి అయిన 4. డా. వేపి సురేష్ విచ్చేశారు. విజ్ఞాన రంగంలో గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు చూపినటువంటి ఆసక్తి, విజ్ఞాన రంగం పట్ల పిల్లలకి ఉన్న అభిరుచిని చూసి ఎంతగానో ప్రశంసించారు. దీనికి వెనక ఉండి నడిపించిన ప్రిన్సిపాల్ కల్పనకు వారియొక్క ఉపాధ్యాయులకు, ఉపాధ్యామేతర బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలోను శారీరకంగా, మానసికంగా దృఢత్వాన్ని పొందేలా చేసే ఏకైక పాఠశాల మా గౌతమ్ మోడల్ స్కూల్ అని తెలిపారు. దీనికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియ జేశారు.

# వర్గీకరణకు మందకృష్ణ అడ్డుపడితే సహించం

## మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఆగ్రహం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : 30 ఏళ్ల మాదిగల ఆకాంక్షను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంటే మందకృష్ణ మాదిగ అడ్డుపడటం న్యాయం కాదని మాజీ మంత్రి , సీనియర్ నాయకులు మోత్కుపల్లి నరసింహులు అన్నారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మాదిగ, మాదిగ అనుబంధ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, పిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్యలు పాల్గొని మాట్లాడారు. మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ.. వర్గీకరణ కోసం మాదిగలు కండ్లు కాయలు కాసేలా గత 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు ఆగస్టు 1న రాష్ట్రాలకు ఇచ్చిన అధికారంతో, తెలంగాణ ప్రభుత్వం దళితుల వర్గీకరణకు ఏక సభ్య కమిషన్ ను నియమించిందనీ అన్నారు. కమిషన్ రిపోర్టును రెండు సభల్లో ఆమోదించిప చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులను వర్గీకరించారని చెప్పారు. దీనికి మందకృష్ణ అడ్డుపడడం న్యాయం కాదని ఆయన ఆగ్రహించారు. జాతిని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయొద్దని మందకృష్ణకు హితోపదేశం చేశారు. అమరుల త్యాగంతో వర్గీకరణ నెరవేరింది తప్ప, ఏ ఒక్కరితో ఇది సాధ్యం కాలేదని తెలిపారు. మంత్రులను మార్చమనేందుకు మందకృష్ణ ఎవరని ప్రశ్నించారు. వర్గీకరణ కల నెరవేరినప్పుడు, డబ్బులు ఎందుకు కొట్టాలని మందకృష్ణను నిలదీశారు. మాదిగ నేతలు లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మందకృష్ణ కలవడం పోరాట వీరులను అవమానించడమేనని అన్నారు. ఎమ్మార్పీఎస్ ... వర్గీకరణ నేపథ్యంలో అంతమైనట్లేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వర్గీకరణకు సహకరించిన ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పిసిసి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. మాదిగ అమరుల కుటుంబాలకు ఐక్యవేదిక తరపున అండగా ఉంటామన్నారు. అమరుల కుటుంబాలను మందకృష్ణ ఏనాడూ పట్టించుకోలేదని చెప్పారు. వర్గీకరణకు మందకృష్ణ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 1న, సాయంత్రం అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అబిడ్స్ నుంచి జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేపడుతున్నట్లు మోత్కుపల్లి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాదిగ నేతలు ప్రొఫెసర్ మల్లేశం మాదిగ, ముంజగల వినయ్ కుమార్, ఇటుక రాజు మాదిగ, కనకరాజు మాదిగ, మేరీ మాదిగ, చింత స్వామి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్ట్‌లో ప్రీమియం బిజినెస్ లాంజ్ ఫ్లైయర్స్ క్లబ్ ను ప్రారంభించిన ఐస్ప్రౌట్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అధికంగా ప్రయాణాలలో ఉండే వ్యాపారస్తులకు విమానాశ్రయ అనుభవాన్ని విప్లవాత్మకంగా మారుస్తూ ఫ్లైయర్స్ క్లబ్ను ఐస్ప్రౌట్ ప్రారంభించింది. తరచుగా ప్రయాణాలలో వుండే వ్యాపారస్తులకు ఈ ఫ్లైయర్స్ క్లబ్ అధునాతనమెన మరియు సన్నద్ధమెన కార్యస్థలాన్ని అందిస్తుంది. యాత్రికులు పని చేయడానికి, సమావేశాలు నిర్వహించడానికి, సమావేశ కాల్లకు హాజరు కావడానికి లేదా విమానాశ్రయంలోని ఉత్పాదక కార్యాలయం లాంటి వాతావరణంలో విశ్రాంతి తీసుకోవడానికి ఈ ఫ్లైయర్స్ క్లబ్ అధునాతనమైన మరియు అత్యున్నతంగా తీర్చిదిద్దబడిన కార్యస్థలాన్ని అందిస్తుంది, అత్యాధునిక ప్రైవేట్ మీటింగ్ రూమ్లు, హై-స్పీడ్ ఇంటర్నెట్, బిజినెస్-క్లాస్ సౌకర్యాలు మరియు అల్ ఫ్రెస్కో సీటింగ్ ఏరియాతో, ఫ్లైయర్స్ క్లబ్ ఫ్లైట్ కోసం వేచి ఉన్నప్పుడు కూడా ఉత్పాదకత ఎప్పటికీ ఆగదని నిర్ధారిస్తుంది. శీఘ్ర సమావేశం, సౌకర్యవంతమైన పని లేదా వ్యూహరచన చేయడానికి నిశ్శబ్ద స్థలం వంటి ఆధునిక వ్యాపార ప్రయాణీకుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను లాంజ్ తీరుస్తుంది. అదనంగా, ఫ్లైయర్స్ క్లబ్ నిపుణులకు సౌకర్యవంతమెన సహాయాన్ని అందించడానికి విమానాశ్రయ ప్రాంగణంలో వ్యక్తిగతీకరించిన ఆతిథ్య సేవను అందిస్తుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని, ఢిల్లీ, గోవా, ముంబై, అహ్మదాబాద్ మరియు భోగాపురంతో సహా భారతదేశంలోని ఇతర ప్రధాన విమానాశ్రయాలకు ఫ్లైయర్స్ క్లబ్ను విస్తరించేందుకు ఐస్ప్రౌట్ చర్చలు జరుపుతోంది. ఐస్ప్రౌట్- సీఈఓ సుందరి పాటిబండ్ల మాట్లాడుతూ తరచుగా ప్రయాణంలో ఉండే నిపుణులు ఎదుర్కొంటున్న సవాళ్లను మేము అర్థం చేసుకున్నాము. ఫ్లైయర్స్ క్లబ్ ప్రయాణానికి మరియు పనికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి, విమానాశ్రయంలో ప్రీమియం, సౌకర్యవంతమెన మరియు పూర్తి సన్నద్ధమెన కార్యస్థలాన్ని అందిస్తోంది. ప్రతి ప్రయాణికుడు ఎక్కడ ఉన్నా, వృత్తిపరమెన మరియు సమర్థవంతమెన పని వాతావరణానికి వీలు కల్పించేలా చూడటం ద్వారా వ్యాపార ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడమే మా లక్ష్యం అని అన్నారు

# గౌతంనగర్ డివిజన్‌లో..విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి



## అధికారులకు, కార్పొరేటర్ సునీత రాముయాదవ్ వినతి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కోరారు. ఈ మేరకు శనివారం ఆమె, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతం నగర్ విద్యుత్ కార్యాలయానికి వెళ్లి ఏడిఈ చంద్రశేఖర్, ఏఈ కిరణ్ లను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కరెంటు కోతలు లేకుండా నిరంతరం మెరుగైన విద్యుత్ సరఫరా అందచేయాలని కోరారు. డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో ఎత్తు తక్కువగా ఉండి, ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఉన్నాయని, వాటిని ఎత్తు ప్రదేశంలో ఏర్పాటు చేసి, చుట్టూ రక్షణగా కంచె ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ఇందిరా నెహ్రూనగర్ లో సర్వీస్ వైర్లకు మరమ్మతులు చేపట్టాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, నర్సింగ్ రావు, బైరుఅనిల్, నందు తదితరులు పాల్గొన్నారు.

# ఉజెన్ మహా కాళేశ్వరుని దర్శించుకున్న బీజేపీ నాయకులు అంబాల రాజేశ్వర్ రావు

సీతాఫలమండి, మేజర్ న్యూస్:
మహా శివరాత్రిని పురస్కరించుకొని తీర్థ యాత్రలో భాగంగా కాశీ విశ్వేశ్వరున్ని, మహాకుంభా మేళాలో పుణ్యస్నానాలు ఆచరించి, మధ్యప్రదేశ్‌లోని ఉజెన్‌మహాకాల్‌లోని శివ లింగాన్ని దర్శించుకున్న సీతాఫలమండి బీజేపీ నాయకులు అంబాల రాజేశ్వర్ రావు మిత్ర బృందం.



# భూకంపాలను తట్టుకునే నిర్మాణాలను రూపొందించాలి

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సూచించిన డాక్టర్ దఫేదార్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భూకంప నిరోధకంగా కాకుండా, భూకంపాలను తట్టుకోగలి గేలా,లేదా భూకంప నిరోధకతను కలిగి ఉండేలా ఆర్ సీసీ నిర్మాణాలను రూపొందించాలని షోలాపూర్ లోని ఎన్.కే. ఆర్చిడ్ ఇంజనీరింగ్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ జే.బీ.దఫేదార్ సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యం లో భూకంపాల సమయంలో నిర్మాణాల పనితీరు ,ప్రవర్తన అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. భూకంప శాస్త్రం యొక్క ప్రాథమిక అంశాలు, భూకంప నిరోధక నిర్మాణాల రూపకల్పన, జడత్వ శక్తుల అభివృద్ధిపై తన ఉపన్యాసంలో డాక్టర్ దఫేదార్ లోతైన అవగాహన కల్పించారు. భూకంప నిరోధక రూపకల్పన సాధారణ సూత్రాలను విశదీకరిస్తూ, భూకంప శక్తుల కింద రాతి,రీఇన్ ఫోర్స్డ్ కాంక్రీట్(ఆర్ సీసీ ) నిర్మాణాల ప్రవర్తను వివరించారు. భూకంప నష్టాన్ని తగ్గించడంలో నిర్మాణాత్మక డక్టిలిటీ యొక్క కీలక పాత్రను నొక్కి చెబుతూ, తీవ్రమైన భూకంపం సంభవించినప్పుడు, ప్రజలు సురక్షితం గా ఖాళీ చేసే అవకాశం ఉందని నిర్ధారించుకోవడం మా ప్రాథమిక లక్ష్యం. దీనిని డక్టైల్ డిజైన్ ద్వారా సాధించవచ్చు. ఇది వైఫల్యానికి ముందు వైకల్యాన్ని తట్టుకునే నిర్మాణం సామర్థ్యాన్ని పెంచుతుందని డాక్టర్ దఫేదార్ స్పష్టీకరించారు. ప్రతి మూలకం ఆన్-సైట్లో తయారు చేస్తారన్నారు కాబట్టి, నిర్మాణాత్మక సమగ్రతను నిర్ధారించడంలో సైట్ ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తారంటూ, ఖచ్చితమైన నిర్మాణ పద్ధతు ల ప్రాముఖ్యతను ఆయన మరింత నొక్కి చెప్పారు. భూకంప తీవ్రత గురించి చర్చిస్తూ, మానవులు, జంతువులు ప్రకంపనల అవగాహన,నిర్మాణాత్మక ప్రతిస్పందన ,నష్టం పరిధి, పర్యావరణ మార్పులు అన్నీ ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి తీవ్రతలో వైవిధ్యాలకు దోహదం చేస్తాయని డాక్టర్ దఫేదార్ వివరించారు. మోడిఫైడ్ మెర్కల్లి ఇంటెన్సిటీ స్కేల్ ఆధారంగా భూకంపాలను వర్గీకరిస్తూ,వాటిని స్వల్ప, మధ్యతరహా, తీవ్ర భూకంపాలుగా ఆయన విశదీకరించారు. డక్టిలిటీని పెంచడానికి అండర్-రీఇన్ఫోర్స్డ్ విభాగాలు, షీర్ వైఫల్యాన్ని నివారించడానికి, భ్రమణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి దగ్గరగా ఉన్న స్టిరప్ లు, ఉక్కు బలాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి సరైన రీ-ఇన్ ఫోర్స్ మెంట్ యాంకరేజ్ వంటి ముఖ్యమైన సూత్రాలను డాక్టర్ దఫేదార్ నొక్కి చెప్పారు. భూకంప నిరోధకతకు నిర్మాణ సమగ్రత, డక్టిలిటీ కీలకమని ఆయన పునరుద్ఘాటిస్తూ తన ఉపన్యాసాన్ని ముగించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ చేపూరి అఖిలేష్ ప్రారంభించగా, కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ అరిజిత్ సాహా వందన సమర్పణతో ముగిసింది.

# కవితా సంకలనాన్ని ఆవిష్కరించిన సుద్దాల అశోక్ తేజ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సీనియర్ జర్నలిస్టు, యువ కవి విష్ణు ప్రసాద్ రచించిన, తెగ మురిసే మేక కవితా సంకలనం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగింది. ప్రముఖ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ జరిగింది. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే విరాహత్ ఆలీ, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, ఎ సి పి శ్రీధర్ రెడ్డి ,కవులు కందుకూరి రమేష్, నరేష్ సూఫీ, పలువురు సామజిక కార్యకర్తలు, కవులు, జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.జర్నలిస్టు గా తన అనుభవాలను కవి గా మారి విష్ణు ప్రసాద్ నేటి సమకాలిక, సామజిక పరిస్థితులకు అద్దం పట్టేలా ఉన్నాయని కొనియాడారు.విష్ణుప్రసాద్ సామాన్యుల గొంతుకగా ఉంటూ ఎన్నో రకాలైన అంశాలను తన కవిత సంకలనం లో రాశాడని వక్తలు ప్రశంసించారు. భవిషత్తులో విష్ణు ప్రసాద్ సమాజానికి మార్గనిర్దేశం చేసేలా మరిన్ని రచనలు చేయాలని వారు ఆకాంక్షించారు.

## కాకతీయ పాఠశాలలో ఘనంగా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన

### ఆకట్టుకున్న విద్యార్థుల నమూనాలు






వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ సెంట్రల్ బ్యాంక్ కాలనీలోని కాకతీయ పాఠశాలలో శనివారం విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా జరిగింది. పాఠశాల విధ్యార్దులు 120 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రదర్శనలో కాకతీయ స్పేస్ సెంటర్, దిప్రాక్షన్ ఆఫ్ లైట్, కన్వెక్షన్ ఆఫ్ హీట్, ఆస్ట్రాయిడ్ ప్రయోగము, ఎ.1 టెక్నాలజీ అండ్ ప్రీ ప్రైమరీ హైపర్ మాల్ లు చాలా ఆకర్షణీయంగా నిలిచాయి. కార్యక్రమంలో కాకతీయ గ్రూప్ ఆఫ్ స్కూల్ వైస్ చైర్మన్ ఎన్. వెంకట్రెడ్డి, జోనల్ ప్రిన్సిపాల్ రమేష్ చంద్ర, డైరెక్టర్స్ బి.వి.డి రవిప్రసాద్, జి. రాధామేడమ్, ప్రిన్సిపాల్ పరిమళ, పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొని ప్రాజెక్టులు ప్రదర్శించిన విధ్యార్దులను అభినందించారు. విధ్యార్దులు పాఠ్య పుస్తకాల అంశాలనే కాకుండా, మేధాశక్తులకి పదును పెట్టి వ్యూహాత్మకంగా ఆలోచించి అత్యద్భుతంగా ప్రదర్శించినందుకు ప్రతి విభాగానికి అభినందనలు తెలియజేసి నేటి పిల్లలే రేపటి దేశాధి నేతలు కావాలని కొనియాడారు.

# సృజనాత్మకతను వెలికితీయడానికే వైజ్ఞానిక ప్రదర్శనలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, చిన్నారులు దాగి ఉన్న సృాఎజనాత్మకతను వెలికితీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు( సైన్స్ ఫెయిర్ ) ఎంతో ఉపయోగపడతాయని జగద్గిరిగుట్ట సిఐ నర్సింహా అన్నారు. శనివారం కూకట్ పల్లి శుభోదయ కాలనీలోని ఎస్.ఆర్.డి.జి పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుండే సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తే మరిన్ని సైన్సు ఆవిష్కరణ జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. చిన్నారుల్లో దాగిఉన్న చిన్న చిన్న ఆలోచనలను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణ చేయడానికి విద్యార్థుల మేధస్సును ప్రోత్సహించినట్లు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ‘ సనాతన ధర్మము’ తెలుగు హిందీ గ్రంథాలు ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్ర భారతి, మేజర్న్యూస్ ః యువకళావాహిని ఆధ్వర్యంలో రాచకొండ మల్లికార్జునరావు రచించిన ‘సనాతన ధర్మము’ ఆధ్యాత్మిక గ్రంథావిష్కరణ సభ డా.కేవీ క్యాంపు కార్యాలయంలో ఆత్మీయంగా జరిగింది.డా.కేవీ రమణాచారి(రిటైర్డ్ ఐఏఎస్)ముఖ్యఅతిథిగా హాజరై తెలుగు, ఇంగ్లీషు గ్రంథాలను ఆవిష్కరించారు.సభాధ్యక్షులుగా యువకళావాహిని సంస్థ అధ్యక్షులు లంకా లక్ష్మీనారాయణ వ్యవహరించారు.ప్రముఖ సాహితీవేత్త డా.ఓలేటి పార్వతీశం , శ్రీధర ప్రభావతి(రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు), డా.పి.రాజేంద్రకుమార్ (సినీరచయిత), కళారంగ భీష్ముడు జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుదిబండి వెంకటరెడ్డి , రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాచకొండ శేషాద్రి -అతిథులుగా హాజరై ప్రసంగించారు.సుప్రియా చక్రవర్తి శిష్యబృందం సంగీత కార్యక్రమం నిర్వహించారు.సనాతన ధర్మంలోని విషయాలు నేటి యువతరానికి , పాఠశాల బాలలకు అందేలా చూడాలని డా.కేవీ రమణాచారి రచయితకు సూచించారు. కుటుంబసభ్యులతో కలసి గ్రంథావిష్కరణ నిర్వహించిన రచయిత రాచకొండను అభినందించారు. ఆచరణలో సనాతన ధర్మాన్ని అందరూ ఆచరించాలని తెల్పారు.తెలుగు, ఇంగ్లీషులతో పాటు త్వరలో హిందీ లో కూడా ఈపుస్తకాన్నిత తీసుకురావాలనే రచయిత సంకల్పాన్ని కేవీ కొనియాడారు. శతమానం భవతి అని రచయితను కేవీ ఆశీర్వదించారు. డా.ఓలేటి మాట్లాడుతూ సనాతన ధర్మమంటే అది శాశ్వితమైన ధర్మమని పేర్కొన్నారు. సుప్రియ,పావని, లక్ష్మన్రవిశాస్త్రి, నాగలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

# రాందేవ్ రావులో డెర్మటాలజీ ఈఎన్టీ క్యాంప్

## ఆదివారం ఉదయం 9 నుంచి 2 గంట వరకు

## రాందేవ్ రావు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు

కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్ పల్లి రాందేవ్ రావు అస్పత్రి లో ఉచిత డెర్మాటలజీ ఈ ఎన్ టీ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు ఓ ప్రకటన లో తెలిపారు. వచ్చే నెల 2 వ తేదీ ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు క్యాంప్ జరుగుతుందన్నారు. ఈ క్యాంప్ లో చెవి నొప్పి, వినికిడి నష్టం, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు ముసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేదు శ్వస, అలర్జీలకు వైద్య పరీక్షలు చేశారనన్నారు. ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్. ఏస్ . శ్వేత డాక్టర్ డి లావణ్య లు ఏ వైద్య శిభిరాన్ని పర్యవేక్షణ చేస్తారన్నారు. డాక్టర్ల సలహామేరకు అవసరమైన వారి కు సి టి స్కాన్ రూ. 1000, ఎం ఆర్ ఐ 2000 లకే చేస్తామన్నారు. అదేవిధంగా మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు, అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పెను కొరకడం, గోరు చుట్లు ఇన్ఫెక్షన్ లకు కు కూడా పరీక్ష లు చేయనున్నామన్నారు. వీటిని డాక్టర్ సి. స్వాతి డాక్టర్. కె. శ్రీహర్ష లు పర్య వేక్షిస్థారన్నారు. డాక్టర్ల సలహామేరకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పి టీ ఏ, ఐ ఎం పి, ఓఏఈ పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. వినికి డి పరికరాలు మీద ప్రత్యేక డిఎం క్యాంప్ ఉంటుందని డాక్టర్ యోబు తెలి యజే శారు. ఈ ఉచిత క్యాంప్ డాక్టర్ కమలాకర్ డైరెక్టర్ .విక్రందేవ్ రావు, మీరా, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో జాతీయ సైన్సు దినోత్సవం

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని అన్ని సైన్స్ శాఖలు సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు హాజరై మాట్లాడుతూ ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తులలో సర్ సివి రామన్ అగ్రగన్యుడు అని కొనియాడారు. యువత అందరూ సైన్స్ ప్రాముఖ్యతను తెలుసుకొని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, వివిధ సైన్స్ విభాగాల అధ్యక్షులు డాక్టర్ అవేష్ మోహివుద్దీన్, డాక్టర్ యాదగిరి, డాక్టర్ బాల నరసింహ, అధ్యాపకులు డాక్టర్ శేఖర్, మధు, నక్క నరసింహ, డాక్టర్ బకరం నరసింహా, డాక్టర్ దుర్గా ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మాదిగ అమరుల కుటుంబాలను పరామర్శించేందుకు రాష్ట్ర వ్యాప్త యాత్ర

## అమరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ వంగపల్లి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఎస్సీ వర్గీకరణ పోరాటంలో తమ నిండు ప్రాణాలను సైతం త్యాగం చేసిన మాదిగ అమరవీరుల వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమయిందని,వారి కుటుంబాలను పరామర్శించడానికి త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపట్టనున్నట్టు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు . శనివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకొని అబిడ్స్ లోని పొన్నాల సురేందర్ మాదిగ,దామోదర్ మాదిగ,మహేష్ మాదిగ విగ్రహానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వంగపల్లి మాట్లాడుతూ...30 యేండ్ల దండోరా ఉద్యమం విజయం సాధించిందంటే దానికి కారణం అమరుల విలువైన ప్రాణత్యాగాలేనని గుర్తు చేశారు. ఎందరో జైలు పాలు కావడం,పోలీసు లాటి దెబ్బలు సైతం ఎదుర్కొన్నారని అన్నారు. ఎమ్మార్పీఎస్ పోరాట పిలుపులో భాగంగా గాంధీ భవన్ ముట్టడిలో అమరుడైన పొన్నాల సురేందర్ మాదిగ 2009 మార్చ్ 01 తారీకు రోజునే మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుతున్నామని అన్నారు.ప్రపంచ చరిత్రలో ఏ ఉద్యమ విజయమైన అమరుల త్యాగలకే దక్కుతుందని అన్నారు. అమరుల త్యాగాల వల్లే ఉద్యమ ఆకాంక్ష నెరవేరుతుంది అని అన్నారు.నాటి తెలంగాణ ఉద్యమం ఎంత న్యాయమైందో, వర్గీకరణ ఉద్యమం అంతే న్యాయమైనదని చెప్పారు. అందుకే దండోరా ఉద్యమం లో అమరులైన కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం వారి ఇంట్లో ఒకరికి ఒక ప్రభుత్వ ఉద్యోగం,ఇందిరమ్మ ఇళ్లు, రూ.50 లక్షల ఇచ్చి ఆర్దికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దండోరా ఉద్యమం లో ప్రాణాలు కోల్పోయిన అమరుల కుటుంబాలను,జైలు పాలు అయినోళ్లను,కేసులు ఎదుర్కొంటున్న వారిని త్వరలో పరామర్శిస్తానని వంగపల్లి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు పొట్టపెంజర రమేష్, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకట్,ఓయు అధ్యక్షులు ఎల్ నాగరాజ్,హైదరాబాద్ అధ్యక్షులు కానుగంటి సురేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామరావు,నాయకులు శాంతి కిరణ్, రాహుల్,సాయిలు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్ సీసీ పైప్ లైన్ నిర్మాణంతో సమస్యలకు చెక్: కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆర్ సీసీ పైప్ లైన్ నిర్మాణంతో ఇక మౌలాలి డివిజన్ పరిధిలోని షఫీనగర్, సాధుల్లా నగర్ బస్తీలలో వరద, డ్రైనేజీ నీటి ముంపు సమస్యలకు శాశ్వతంగా చెక్ పడినట్లేనని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శనివారం ఆమె, షఫీనగర్ లో రూ 34 లక్షల జిహెచ్ఎంసి నిధులతో నూతనంగా చేపట్టబోయే ఆర్ సీసీ పైప్ లైన్ పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...గత దశాబ్దాల కాలంగా షఫీనగర్, సాధుల్లా నగర్ బస్తీలలో వరద, డ్రైనేజీ నీటి సమస్యలతో స్థానికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో వీరి బాధలు వర్ణానాతీతమన్నారు.చిన్నపాటి వర్షం జల్లుకే మౌలాలి ఎగువ ప్రాంతాలనుండి ,అలాగే మౌలాలి గుట్టపై నుంచి వచ్చే వరద నీళ్లు షఫీనగర్, సాధుల్లా నగర్ బస్తీలలోని ఇండ్లలోకి చేరతాయన్నారు. దీంతో స్థానికు లు తీవ్ర అవస్థలు పడేవారని చెప్పారు. తాను వీరి సమస్యలను గుర్తించి ఆర్ సీసీ పైప్ లైన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్ట డంతో వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నా రని తెలిపారు. ఈ పనులు పూర్తయితే వారి కష్టాలకి



తెరపడినట్టేనని కార్పొరేటర్ అన్నా రు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమ స్యలను పరిష్కరిస్తున్న కార్పొరేటర్ కు స్థాని కులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలి మయజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు ఎంఏ ఖుద్దూస్, సాధిక్, జయరాజ్, లక్ష్మి, సల్మా, మెహరాజ్, గౌస్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్సిగుట్ట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ




సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికర్జున్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్, వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విచ్చేసి మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ మాదిగ అమరవీరుల త్యాగాలను మాదిగ జాతి మరువదు, అన్నారు. గౌరవ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పునిచ్చిన సందర్భంగా 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఆ విజయాన్ని అంకితం ఇస్తున్నామని సుప్రీంకోర్టు సాక్షిగా తెలిపాము అన్నారు. మాదిగ అమరవీరుల ఆశయాలు సాధించడం అంటే వర్గీకరణ విజయాన్ని మాదిగ జాతికి భవిష్యత్ తరాలకు అందించడమే, నిజమైన నివాళులని ఆ విజయం ఎమ్మార్పీఎస్ సాధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఎబిసిడి లుగా అమలు చేయాలని సంపూర్ణంగా శాస్త్రీయంగా ఎస్సీల్లో 59 కులాలకు సమాన న్యాయంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొర్ర బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్, జాతీయ అధికార ప్రతినిధి, టివి నరసింహ రావు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మునిరతి అరుణ్ మాదిగ, కొప్పుల సాయికుమార్ మాదిగ, నలిమల విజయరావు మాదిగ, ఎడవల్లి యాదయ్య మాదిగ, కొండ్రుపల్లి శివ మాదిగ, వానం నర్సింగ్ రావు మాదిగ, నడిమిటి నరసింహస్వామి మాదిగ, ఎడ్ల రుద్ర మాదిగ, సూరారం సుజాత మాదిగ, దేవేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికల బరిలో ఆర్.పి.ఐ పార్టీ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల బరిలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అతవాలె) పార్టీ నిలుస్తుందని పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ పేర్కొన్నారు. శనివారం బషీర్బాగ్ , ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా పద్మకు నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు ప్రకటించారు. ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైనట్లు చెప్పారు.




రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు తామే సరైన ప్రత్యర్థులమని పేర్కొన్నారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా తమ పార్టీ పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ ,ఉపాధ్యక్షులు పీటర్ రఘు ముద్రి, కార్యదర్శి గోరఖ్ నాథ్ సింగ్, మహిళా విభాగం ఇంచార్జ్ రోజా రాణి, హైదరాబాద్ ఇంచార్జ్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం

## చైతన్య మహిళా సంఘం నేతల వెల్లడి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహిళల పోరాట స్ఫూర్తిని చాటేలా మార్చి 8న వికారాబాద్ లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం ఘనంగా నిర్వహిస్తున్నట్లు చైతన్య మహిళా సంఘం నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం హైదర్గూడా, ఎన్ఎస్ఎస్ భవనంలో మీడియాతో వారు మాట్లాడారు. మహిళల, బాలికల హక్కులు సమానత్వం, సాధికారత కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. వికారాబాద్ క్లబ్ నుండి బీజేఆర్ చౌరస్తా వరకు ఉదయం 10 గంటల ప్రాంతంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే సభకు చెందిన వాల్ పోస్టర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ బి జ్యోతి, సిటీ కన్వీనర్ సత్య ,వికారాబాద్ జిల్లా కార్యదర్శి అలివేలు, హైదరాబాద్ కోకోన్వీనర్ శ్రీదేవి, సభ్యులు విజయ, సావిత్రి ,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# 'టెడ్ ఎక్స్ అనురాగ్ యూ-2025'ను నిర్వహించిన అనురాగ్ యూనివర్సిటీ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అనురాగ్ యూనివర్సిటీ టెడ్ ఎక్స్ అనురాగ్ యూ-2025కి ఆతిథ్యమిచ్చింది. విభిన్న రంగాలకు చెందిన ఆలోచనాపరులు, ఆవిష్కర్తలు, నిపుణులను ఒకచోట చేర్చింది. 'నెక్ట్స ఈజ్ నౌ' అనే థీమ్ చుట్టూ కేంద్రీకృతమై, వక్తలు సైయంట్ వ్యవస్థాపకుడు డా. బివిఆర్. మోహన్ రెడ్డి, బ్లూ క్రాస్ వ్యవస్థాపకురాలు అక్కినేని అమల, మాజీ ఐఏఎస్ డా.జయప్రకాష్ నారాయణ్ సాంఘిక సంస్కరణ, సాంకేతికత, వ్యవస్థాపకత, కళలకు సంబంధించిన అంశాల గురించి ప్రేక్షకులతో మాట్లాడారు. విద్యను విప్లవాత్మకంగా మార్చడం, నాయకత్వాన్ని పునర్నిర్మించడం నుండి సృజనాత్మకత, సుస్థిరత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను పెంచడం వరకు చర్చలు నిర్వహించారు. కార్యక్రమంలో డెలాయిట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ మోమిడి, ఆంసాట్ టెక్నాలజీస్ సీఈఓ రిద్ధీష్ సోనీ, వీడియో సృష్టికర్త అగ్నివ్ వినోద్, శాండిల్య పిసాపాటి, కార్తీ సుబ్బరామన్, నిష్ఠ యోగేష్ పాల్గొన్నారు.

# లోక కళ్యాణం కోసం



కాకినాడ జిల్లా పిఠాపురం లోని వేణు గోపాల స్వామి గుడి వీధి లో సావిత్రూ కారక్ చయన్ మహా యాగం జరిగింది. ఈ యాగం మైథిలి చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ మీనాక్షి గిరి ధారి, అనంత పూజారి, ఆమెయ నిర్వహణ లో జరిగింది. దీనికి బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి ముఖ్య అతిథిగా విచ్చేశారు. లోక కళ్యాణం గురించి ఈ యాగం నిర్వహించినట్లు మీనాక్షి తెలిపారు. మొదటి రోజు గణపతి హోమం , నవ గ్రహ పూజ , మహా న్యాస రుదభ్రిషేకం, మంగళారతి జరిగినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు:

**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్




అమీర్ పేట,మేజర్ న్యూస్:పేదల ఆకలి తీర్చడం కోసం తమ వంతుగా మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సనత్ నగర్ డివిజనులోని మోడల్ కాలనీలో ట్రస్ట్ ఆధ్వర్యంలో 90 రోజుల పాటు నిర్వహించనున్న ఉచిత అన్నదాన శిబిరాన్ని ఆయన శనివారం ప్రారంభించారు.అక్కడకు వచ్చిన పేదలకు భోజనాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడంలో గొప్ప కార్యక్రమంగా చెప్పారు.గత 10 సంవత్సరాల నుంచి దాతల సహకారంతో నాణ్యమైన ఆహారం అందిస్తూ పేదల ఆకలిని తీర్చడం సత్సంకల్పానికి నిదర్శనమన్నారు.వేసవి అంతటా ప్రతిరోజూ సుమారు 300ల మందికి భోజనం, 600ల మందికి మజ్జిగను అందించేలా ప్రణాళికను అమలు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ట్రస్ట్ నిర్వాహకులను అభినందించి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి,డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ బుచ్చిబాబు,ట్రస్ట్ సభ్యులు రవీంద్ర బాబు,సభ్యులు శశికాంత్,మాచారావు, బిఆర్ఎస్ నాయకులు సురేశ్ గౌడ్,ఖలీల్,శేఖర్,రాజేశ్ ముదిరాజ్, జమీర్, సమీవుల్లా, సీనియర్ సిటిజన్స్ పార్థసారధి, మాణిక్ రావు,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మసీదు కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే వివేకానంద్ సమీక్షా సమావేశం


కొంపల్లి మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ డివిజన్లు, కార్పొరేషన్, మున్సిపాలిటీలలోని వివిధ ప్రాంతాలలో గల మసీదులు, ఈద్గాల వద్ద మౌలిక వసతుల కల్పనపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వివిధ విభాగాల ఉన్నతాధికారులు, మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని మసీదులు, ఈద్గాలు, ఇతర ప్రార్థన మందిరాల వద్ద పారిశుద్ధ నిర్వహణ, మంచినీటి సౌకర్యం, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను చేపట్టి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా నియోజకవర్గంలోని మసీదుల వద్ద ఏవైనా పనులు మిగిలిపోయినట్లైతే యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి,




జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహ, ఈఈ కిష్టప్ప, లక్ష్మీ గణేష్, వివిధ విభాగాల అధికారులు, ముస్లిం మత పెద్దలు, పలు డివిజన్ల అధ్యక్షులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

## అదనపు తరగతి గదుల నిర్మాణానికి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు శంకుస్థాపనలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్,కొండాపూర్ డివిజన్,మాదాపూర్ డివిజన్,గచ్చిబౌలి డివిజన్ లలోని పాఠశాలలో ఎమ్మెల్యే ఎస్ డి ఎఫ్ నిధులు రూ.2 కోట్ల 56 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఆదనపు తరగతి గదులు నిర్మాణం పనులకు ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,జగదీశ్వర్ గౌడ్,హమీద్ పటేల్,గంగాధర్ రెడ్డిలతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా అదనపు తరగతి గదులను నిర్మిస్తున్నామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.తరగతి గదుల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. దశల వారీగా అన్ని పాఠశాలలు అభివృద్ధి చేయడం జరుగుతు ందని, విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవసరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు



తెలిపారు.తరగతి గదులు. క్లాస్రూంలో డ్యూయల్ డెస్కు.. విద్యుత్తు వెలుగులు.. పరిశుభ్రమైన టాయిలెట్లు.. స్వచ్ఛమైన మంచినీళ్ల ట్యాంక్లు.. వంటగదులు.. భోజనశాలలు.. వాకింగ్ ట్రాక్లు.. చుట్టూ ప్రహరీలు.. ఇలా అనేక సకల సదుపాయాలతో విద్యార్థులు ఏకాగ్రతతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవసరమైన ఆహ్లాదకర వాతావరణాన్ని పంచిపెడుతున్నాయి. పిల్లల చదువులకు సరికొత్త భరోసాను అందిస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ రాంకుమార్, డీఈ కలిముద్దీన్, ఏ ఈ శ్యామ్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; జన్మదిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ దంపతులు ను సీఎం రేవంత్ రెడ్డి గారు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డినీ రేవంత్ రెడ్డి ఆశీర్వదించారు. నగర అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తున్నందుకు, మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నందుకు శ్రీలత శోభన్ రెడ్డిని ముఖ్యమంత్రి అభినందించారు. భవిష్యత్తులో ఆమె మరెన్నో పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఈ సందర్భంగా సీఎం ఆకాంక్షించారు.

# 150 మోండా డివిజన్‌ను పట్టించుకోని కాంగ్రెస్ నాయకులు : మల్లికార్జున గౌడ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: 150 మోండా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ డివిజనల్ ఓటర్లకు వారి రేషన్ కార్డులు, వితంతు పింఛన్లు మొదలైన వాటి గురించి ఎటువంటి ప్రయత్నాలు చేయలేదు, కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రయోజనకరమైన పథకాల కోసం ప్రజలు తమ రిజిస్ట్రేషన్ కోసం అణు మూలల నుండి తిరుగుతున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలను సంప్రదించగా మా వద్ద ఫారాలు లేవని చెప్పారు. టోకెన్ కోసం దరఖాస్తుదారు ఉదయం 9 నా రావాలని మీ సేవా కో-ఆర్డినేటర్లకు సమీపంలోని జిరాక్స్ దుకాణం నుండి ప్రజలు 20 రూపాయలకు ఏదో విధంగా సాధించారు. టోకెన్లు తీసుకున్నా ఓటర్లు, కుటుంబ సభ్యులతో కలిసి గంటల తరబడి తిరుగుతున్నారు.

# రంజాన్ మాసం సజావుగా జరుపుకోవాలి

## ఎమ్మెల్యే ముఠా గోపాల్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రభుత్వ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ముఠా గోపాల్ జలమండలి, జిహెచ్ఎంసి, విద్యుత్ శాఖ, ముషీరాబాద్ పోలీసులు, చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసుల తో కలిసి ఎమ్మెల్యే బోలక్పూర్ డివిజన్లో ప్రసిద్ధిగాంచిన బడి మజీద్, బిలాల్ మసీద్ తదితర వాటిని సందర్శించి మసీదు పెద్దలతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ముస్లింలు ఉపవాస దీక్షలో ఉండి సామూహిక ప్రార్థన చేసేందుకు మసీదులకు వేల సంఖ్యలో హాజరుకానుండడంతో మసీదుల వద్ద వెంటనే కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, మంచినీటి సౌకర్యం, పారిశుద్ధ సమస్య తలెత్తకుండా జిహెచ్ఎంసి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సకాలంలో స్పందించి పనులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం కార్తీక్ రెడ్డి, మేనేజర్ కృష్ణమోహన్, జిహెచ్ఎంసి డి ఈ సన్నీ , శానిటైజర్ సూపర్వైజర్ గోవర్ధన్, చిక్కడపల్లి ట్రాఫిక్ ఎస్సై యాదగిరి, ముషీరాబాద్ ఎస్సై ప్రసాద్ రెడ్డి , స్ట్రీట్ లైట్ సూపర్వైజర్ బాలు నాయక్, గొల్లవూడి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వై .శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర నాయకులు షరీఫ్ , మసీద్ సభ్యులు నజీర్ భాయ్, దిల్బర్ హుస్సేన్, రహీం , డివిజన్ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ అలీ, రెహమత్ అలీ, నాయకులు శంకర్ గౌడ్ మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, హాజీ పాష,దస్తగిరి, ప్రవీణ్, కేం సాయి, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

# పూర్ణోదయ స్కూల్‌లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

● ప్రదర్శనను ప్రారంభించిన మాజీ కార్పోరేటర్ లక్ష్మీప్రసన్న ● పూర్ణోదయలో ఉత్తమ విద్య, ఉన్నత లక్ష్యంతో కూడిన శిక్షణ ● పూర్ణోదయ స్కూల్ డైరెక్టర్ ఆదిత్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి యస్.కె.డినగర్ కాలనీలోని పూర్ణోదయ కాలనీలో శనివారం విద్యా, వైజ్ఞానిక (లెర్నింగ్ ఫెస్టివల్ -2025 ) ఘనంగా జరిగింది. కార్యక్రమానికి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. లెర్నింగ్ ఫెస్టివల్ సందర్భంగా విద్యార్దినీ, విద్యార్దులు చేసిన ప్రాజెక్టు వర్క్ నమూనాలను, జాతీయ అంతర్జాతీయ పరిజ్ఞానంతో వారు తయారు చేసిన పరికరాలను తిలించారు. విద్యార్దులు భవిష్యత్తులో డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలుగా ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా మాజీ కార్పోరేటర్ లక్ష్మీప్రసన్న ఆకాంక్షించారు. పూర్ణోదయ స్కూల్ డైరెక్టర్ ఆదిత్య మాట్లాడుతూ ఉత్తమ విద్య అందించడంతో పాటు విద్యార్దులు శాస్త్ర, సాంకేతిక రంగాలలో రాణించే విధంగా ఉన్నత లక్ష్యంతో కూడిన శిక్షణ పూర్ణోదయలో ఉంటుందన్నారు. విద్యార్దుల అభిరుచులకు అనుగుణంగా వారికి ఇష్టమైన రంగంలో రాణించేందుకు తగిన ప్రోత్సహం అందిస్తు తమ ఆద్యాపక బృందం ముందుకు సాగుతుందన్నారు.

# యువత ఉద్యోగాల కల్పన కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విశేష కృషి- మధు యాష్కి గౌడ్

పెద్ద ఎత్తున జాబ్ మేళాను సద్వినియోగం చేసుకున్న యువత- మహిళలు ఎంపికైన వారికి మధుయాష్కి గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాలు





కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ గారు పేర్కొన్నారు. ఫాక్స్ కాన్ కంపెనీ లో ఉద్యోగాల కల్పనలో భాగంగా మధుయాష్కి గౌడ్ గారి ఆధ్వర్యంలో జాబ్ మేళాను శనివారం హస్తినాపురం లోని ఏఎంఆర్ కన్వెన్షన్ హల్ లో నిర్వహించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో జాబ్ మేళాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన పలువురికి నియామక పత్రాలను మధుయాష్కీ గారు అందజేశారు. ప్రభుత్వ రంగంతోపాటు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగుల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కృుఎషి చేస్తుందన్నారు. రాహుల్ గాంధీ గారు కూడా నిరుద్యోగ సమస్య రూపుమాపే విషయంపై పోరాడుతున్నారన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవతో దేశ విదేశాల నుంచి కంపెనీలు తెలంగాణకు వస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలన్నారు. ఫాక్స్ కాన్ కంపెనీ వారు నగరానికి 70 కిలోమీటర్ల పరిధిలో ఉచిత బస్సు, ఉచిత భోజనం, ఈ ఎస్ఐ, పీ ఎఫ్ సదుపాయాలను కల్పిస్తూ, ఉద్యోగాలు ఇస్తున్నారని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎల్. బి. నగర్, మహేహశ్వరం, ఇబ్రహీంపట్నం ప్రాంతాల వాసులు ఉద్యోగాలు పొంది ఆర్థిక ఉపశమనం పొందవచ్చన్నారు. కాలనీలు బస్తీలలోనూ జాబ్ మేళాలు నిర్వహించాలని కాంగ్రెస్ నాయకులకు ఈ సందర్భంగా సూచించారు. ఫాక్స్ కాన్ కాంపెనీలో 90 శాతం యువతులకు, 10 శాతం యువకులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారు, కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి గారు, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పాశం అశోక్ గౌడ్, నెలపాటి రామారావు, బుడ్డా సత్యనారాయణ, టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ ఆంగోతు వెంకటేష్ గారు, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దాము మహేందర్ యాదవ్, శశిధర్ రెడ్డి గారు, కొండోజు శ్రీనివాస్, విద్యా రెడ్డి, ఫాక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులు మణికంత, లోకేష్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్ట్‌లో ప్రీమియం బిజినెస్ లాంజ్ ఫ్లైయర్స్ క్లబ్‌ను ప్రారంభించిన ఐస్ప్రౌట్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అధికంగా ప్రయాణాలలో ఉండే వ్యాపారస్తులకు విమానాశ్రయ అనుభవాన్ని విప్లవాత్మకంగా మారుస్తూ ఫ్లైయర్స్ క్లబ్ను ఐస్ప్రౌట్ ప్రారంభించింది. తరచుగా ప్రయాణాలలో వుండే వ్యాపారస్తులకు ఈ ఫ్లైయర్స్ క్లబ్ అధునాతనమెన మరియు సన్నద్ధమెన కార్యస్థలాన్ని అందిస్తుంది. యాత్రికులు పని చేయడానికి, సమావేశాలు నిర్వహించడానికి, సమావేశ కాల్లకు హాజరు కావడానికి లేదా విమానాశ్రయంలోని ఉత్పాదక కార్యాలయం లాంటి వాతావరణంలో విశ్రాంతి తీసుకోవడానికి ఈ ఫ్లైయర్స్ క్లబ్ అధునాతనమైన మరియు అత్యున్నతంగా తీర్చిదిద్దబడిన కార్యస్థలాన్ని అందిస్తుంది, అత్యాధునిక ప్రైవేట్ మీటింగ్ రూమ్లు, హై-స్పీడ్ ఇంటర్నెట్, బిజినెస్-క్లాస్ సౌకర్యాలు మరియు అల్ ఫ్రెస్కో సీటింగ్ ఏరియాతో, ఫ్లైయర్స్ క్లబ్ ఫ్లైట్ కోసం వేచి ఉన్నప్పుడు కూడా ఉత్పాదకత ఎప్పటికీ ఆగదని నిర్ధారిస్తుంది. శీఘ్ర సమావేశం, సౌకర్యవంతమైన పని లేదా వ్యూహరచన చేయడానికి నిశ్శబ్ద స్థలం వంటి ఆధునిక వ్యాపార ప్రయాణీకుల అభివృుఎద్ధి చెందుతున్న అవసరాలను లాంజ్ తీరుస్తుంది. అదనంగా, ఫ్లైయర్స్ క్లబ్ నిపుణులకు సౌకర్యవంతమెన సహాయాన్ని అందించడానికి విమానాశ్రయ ప్రాంగణంలో వ్యక్తిగతీకరించిన ఆతిథ్య సేవను అందిస్తుంది. ఈ విజయాన్ని పురస్క రిం చుకుని, ఢిల్లీ, గోవా, ముంబె, అహ్మదాబాద్ మరియు భోగాపురంతో సహా భారతదేశంలోని ఇతర ప్రధాన విమానాశ్రయాలకు ఫ్లైయర్స్ క్లబ్ను విస్తరించేందుకు ఐస్ప్రౌట్ చర్చలు జరుపుతోంది.ఐస్ప్రౌట్- సీఈఓ సుందరి పాటిబండ్ల మాట్లాడుతూ తరచుగా ప్రయాణంలో ఉండే నిపుణులు ఎదుర్కొంటున్న సవాళ్లను మేము అర్థం చేసుకున్నాము. ఫ్లైయర్స్ క్లబ్ ప్రయాణానికి మరియు పనికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి, విమానాశ్రయంలో ప్రీమియం, సౌకర్యవంతమెన మరియు పూర్తి సన్నద్ధమెన కార్యస్థలాన్ని అందిస్తోంది. ప్రతి ప్రయాణికుడు ఎక్కడ ఉన్నా, వృుఎత్తిపరమెన మరియు సమర్థవంతమెన పని వాతావరణానికి వీలు కల్పించేలా చూడటం ద్వారా వ్యాపార ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడమే మా లక్ష్యం అని అన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చెంత పొంచి ఉన్న ప్రమాదం

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు వద్ద రక్షణ వలయాలు లేక పోవడంతో ప్రమాదం పొంచి ఉన్నాయి. ప్రధానంగా ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని తాళ్లబస్తీ మెయిన్ రోడ్ వద్ద నున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు రక్షణ కంచె లేదు. విద్యుత్ తీగలు నేలకు తాకుతు న్నాయి. అసలే ఇది స్లమ్ ఏరియా, అందులోనూ ఇది మెయిన్ రోడ్డు. సమీపం లోనే ప్రభుత్వ పాఠశాల ఉంది. అనునిత్యం జనసంచారం, వాహనాల రద్దీ అధికంగా ఉండే ప్రాంతం. ఇలా నేలకు తాకుతూ



విద్యుత్ తీగలు ఉంటే అప్రమత్తంగా లేక పోతే ఇక్కడ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఎలాంటి ప్రమాదం జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి ముందు జాగ్రత్తగా ఈ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ రక్షణగా గోడ లేదా జాలీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు

# డా.బండారు సుజాతాశేఖర్‌కు సత్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్‌ఃఅక్షరయాన్, సీతాస్, అభిజ్ఞ భారత్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 2రోజుల జాతీయ సాహిత్యసదస్సులు రవీంద్రభారతిలో ప్రారంభమ య్యాయి .ఆహత సంగీతాల యం చే వాద్యగోష్టి నిర్వహించారు. వారసత్వ దీప్తుల పురస్కాలనుప్రదానం చేసారు. ఐఎఎస్ చిట్ల పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 19మంది ఈ పురస్కారాలను ప్రదానం చేసి సత్కరించారు. ఆతరం రచయిత్రుల జీవనప్రస్థానంపై ఈతరం రచయిత్రుల పత్రసమర్పణ శీర్షికన పలువురు రచయిత్రులు పత్రసమర్పణ చేసారు. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ నాయని కృష్ణ కుమారి సాహితీవైభవంపై ప్రముఖ సాహితీవేత్త రచయిత్రి డా.బండారు సుజాతాశేఖర్ సోదాహరణంగా ప్రసంగించారు. నిర్వాహకులు ఈ రచయిత్రిని ఘనంగా సత్కరించారు.

# డ్యాన్స్ వర్క్‌షాప్...!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణభాషా, సాంస్కృతిక శాఖ, ఫోక్‌ట్రైబల్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజబహదూర్ వెంకట రామిరెడ్డి మహిళాకళాశాలలో (బర్కత్‌పుర)25రోజుల పాటు మాథూరి నృత్యం వర్క్‌షాప్ నిర్వహించారు. శనివారం వర్క్‌షాప్ ముగింపు వేడుకలు జరిగాయి. 20మంది విద్యార్థినులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనిశిక్షణ పూర్తిచేసారు. తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.మామిడి హరిక్రిష్ణ, డా.అచ్యుతాదేవి కళాశాల ప్రిన్సిపాల్, సింధూరి దేవి వైస్ ప్రిన్సిపాల్, డా.సుమిత్ర జైస్వాల్ (కల్చరల్ కమిటీ) పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాన్ని చూసి, కళాకారుల ప్రతిభను ప్రశంసించారు. డీఆర్‌కే విశ్వకర్మ సభను సమన్వయం చేసారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చింతల్ మున్సిపల్ సర్కిల్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రాసమల్ల యాదగిరి మాదిగ అధ్యక్షతన శనివారం మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అమరవీరుల ప్రాణ త్యాగాలు వృుఎధా కాలేవని వర్గీకరణ సాధించుకున్నామని అన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఏ బి సి డి గా వర్గీకరణ అమలు చేయాలని, పద్మశ్రీ మందకృుఎష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమం మండలాల వారిగా జిల్లాల వారీగా సన్నద్ధం అవుతున్నామని తెలియజేశారు. జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఎంతటి త్యాగానికైనా వెనుకాడమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యకార చరణ చైర్మన్ బూదాల విజయభాస్కర రావు, జిల్లా యువసేన ఇసురం రమేష్, మట్ట నర్సింలు, మాల మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎన్ సలోని, ఆటో బలరాం, కె కురుమయ్య, భూమయ్య సాగర్, విజయ్ కుమార్ మాదిగ, జర్నలిస్టు ఫోరం నాయకులు లాలయ్య, రిపోర్టర్ సురేందర్, డప్పు రామస్వామి మాదిగ, తొండ వెంకట్ మాదిగ, గణేష్ మాదిగ, నరేష్ మాదిగ, శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొన్నారు.


# బీసీలకు వైద్య విద్యను దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర

● వైద్య విద్యార్థి అడ్మిషన్లలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలి ● అఖిలభారత బీసీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జస్టిస్ ఈశ్వరయ్య
● బీసీ విద్యార్థులను మెడికల్ విద్యకు దూరం చేయొద్దు ● రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు ● పీజీ వైద్య విద్య అడ్మిషన్లలో బడుగులకు
అన్యాయం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పీజీ వైద్య విద్య అడ్మిషన్లలో బీసీ విద్యార్థులకు జీవో నెంబర్ 550 ను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అన్యాయం తలపెడుతుందని జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్, అఖిలభారత బీసీ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జస్టిస్ వంగాల ఈశ్వరయ్య అన్నారు . శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పీజీ మెడికల్ అడ్మిషన్లలో – బీసీ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై వారు మాట్లాడారు. ఈ సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) ద్వార వివరించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ... ప్రతి విద్యా సంవత్సరం కాళోజి ఆరోగ్య విశ్వవిద్యాలయం ద్వారా చేపడుతున్న పీజీ అడ్మిషన్లలో రిజర్వేషన్ వర్గాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందా. దీనినీ సరిదిద్దాలని సుప్రీంకోర్టులో అఖిలభారత బీసీ ఫెడరేషన్ ద్వారా కేసు వేశామని అన్నారు. సుప్రీంకోర్టు ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని రాష్ట్ర హైకోర్టు చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ అన్యాయంపై ఇప్పటికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృాఎష్టి కూడా తీసుకెళ్లామని ఆయన తెలిపమన్నారు . పీజీ వైద్య విద్య అడ్మిషన్లలో జీవో నెంబర్ 550 ని అమలు చేయకపోవడం మూలంగా ప్రతి విద్యా సంవత్సరం బిసి విద్యార్థులు సుమారు 300 పీజీ మెడికల్ అడ్మిషన్స్ సీట్లు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఉన్నట్టుగానే అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు జరిగిన తీరుగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ జీవోను అమలు చేసి రిజర్వేషన్ వర్గాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం దేనిని ఆయన వ్యాఖ్యానించారు. లేకుంటే రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత బీసీ విద్యార్థులకు వైద్య విద్యకు దూరం చేయడానికి ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని అందులో భాగంగానే మొదటగా ఎంబిబిఎస్ కోర్సులు 550 జీవో అమలు చేయకుండా రిజర్వేషన్ వర్గాలకు తీవ్రని అన్యాయాన్ని తలపెట్టాలని చూస్తే తమ పోరాటం చేసి ఎంబిబిఎస్ అడ్మిషన్లు 550 జీవోను అమలు చేయించామని అదే విధంగా పీజీ అడ్మిషన్లు కూడా అమలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం 48 గంటల్లోగా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గత 11 సంవత్సరాలుగా పీజీ వైద్య విద్యలో బీసీ, ఎస్సీ ,ఎస్టీ రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలు చేయకపోవడం మూలంగా సుమారు మూడు వేల ఫీజీ సీట్లను రిజర్వేషన్ వర్గాల విద్యార్థులు కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. దీని అంతటికి కారణం గత పది సంవత్సరాలుగా కాలోజి హెల్త్ యూనివర్సిటీ విసి కర్ణాకర్ రెడ్డి కారణమని జాజుల మండిపడ్డారు తక్షణమే కరుణాకర్ రెడ్డిని విసీ బాధ్యతలు నుంచి తప్పించి బీసీ సమాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తికి కాళోజి ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీగా నియమించాలని అయన డిమాండ్ చేశారు బీసీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ద్రోహం తలపెడితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని రెండు మూడు రోజుల్లోనే ప్రభుత్వం నుండి సానుకూల వైఖరి రాకుంటే హైదరాబాదులో అఖిలపక్ష పార్టీలు బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాలు మేధావులతో విస్తృాఎతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని జాజుల వెల్లడించారు.బీసీ మేధావుల ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు మాట్లాడుతూ... బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థుల జరుగుతున్న అన్యాయాన్ని సీఎం దృాఎష్టికి, అలాగే చీఫ్ సెక్రటరీ దృాఎష్టికి తీసుకెళ్తామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అడ్మిషన్లలో బీసీలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. బీసీలకు అన్యాయం తలపెట్టాలని చూస్తే బీసీ, ఎస్సీ ,ఎస్టీ సంఘాలు ఐక్యంగా ఉద్యమించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు. అఖిల భారత బీసీ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ ఎంఎస్ గౌడ్, డాక్టర్ బండి సాయన్న, డాక్టర్ సురేష్ గౌడ్, కనకాల శ్యాం కురుమ, జూకంటి రవీందర్, విఠోబా, రాచమల్ల అనిల్, ప్రవీణ్ కుమార్, ఈడియా శ్రీనివాస్, శ్రీకాంత్ నేత, బిక్షమయ్య, తదితరులు పాల్గొన్నారు .

## సమాజచైతన్యపు అలారం మోగిస్తున్న కవి 'రేడియం' కొండన్న! : అమ్మంగి వేణుగోపాల్



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ సాహత్య అకాడమీ సాహిత్యవారం శీర్షికన నిర్వహించే సాహితీకార్యక్రమంలో కవి రేడియమ్ రచించిన 2 పుస్తకాల ఆవిష్కరణ సభ అకాడమీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నమ్మలేని నిజాలు, జీవగ ణితం –అనే 2 కవిత్వం పుస్తకాలను ఆవిష్కరించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి సభకు అధ్యక్షత వహించారు. నమ్మలేని నిజాలు పుస్తకాన్ని నేటినిజం సంపాదకుడు బైసాదేవదాసు, జీవగణితం పుస్తకాన్ని డా.అమ్మంగి వేణుగోపాల్ ఆవిష్కరించారు. ప్రముఖ సాహితీవేత్త డా.చెన్నకేశవరెడ్డి,కవి నాగవరం బలరాం అతిథులుగా పాల్గొన్నారు. డా.నామోజు బాలాచారి మాట్లాడుతూ యువకవులకు, సాహితీవేత్తలకు వారు రచించిన గ్రంథాల ఆవిష్కరణకు, సాహితీ చర్చలకు అకాడమీ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. కవి రేడియమ్‌ను ఆయన అభినందించారు. బైసాదేవదాసు మాట్లాడుతూ మనుషులను ప్రేమించే గుణం , లోకం పోకడల్ని అర్థం చేసుకునే మనసు ఉన్నవారే మంచి సాహిత్యాన్ని సృష్టించగలరని, మనిషితనాన్ని నిలుపుకోవలని సూచించారు. రేడియమ్ పరిచయంతోనే కవి ప్రతిభను గుర్తించి నేటినిజంలో రెగ్యులర్ కాలమ్‌ను ఇవ్వడం జరిగిందని తెలిపారు. కవులు జీవితాన్ని లోతుగా అర్థం చేసుకుని పదికాలాలలాటు నిలిచే కవిత్వాన్ని సృష్టించాలని ఆయన సోదాహరణంగా వివరించారు. అలిశెట్టి కవిత్వం, రేడియం కవిత్వంలోని పలు కవితలను ఆయన చదవి విన్పించారు. అమ్మంగి వేణుగోపాల్ మాట్లాడుతూ విరసం కవి కొండన్న రేడియమ్ పేరుతో రాసిన కవిత్వం గొప్పగా ఉందని, పలు కవితలను ఉదహరిస్తూ ఆ కవిత్వపు విశిష్టతను వివరించారు.మనిషి శరీరంలో ఉన్న జీవగడియారంలా, సమాజంలో జరుగుతున్న రుగ్మతలపై అలారం మోగించి సమాజ చైతన్యానికి దోహదపడుతున్న కవి రేడియంను అభినందించారు. నాగవరం బలరాం మాట్లాడుతూ రేడియం తన జీవిత అనుభవాలతో ఓ నవల రాయాలని సూచించారు. డా.చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ కవి రేడి యమ్‌తో తనకు ఉన్న స్నేహాన్ని , తమ కుటుంబంతో రేడియం కు ఉన్న అనుబంధాన్ని వివరించి కవిని అభినందించారు.రాసిన కవిత్వంలో పలు సూచనలులను ఆయన తెలిపారు.

## సైన్స్ ఫెయిర్‌తో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న అశోక వన్ మాల్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, అశోక వన్ మాల్ క్రిమ్సన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్ – సుచిత్ర సెయింట్ మైఖేల్స్ స్కూల్ – అల్వాల్) సహకారంతో విజ్ఞానప్రధానమైన సైన్స్ ఫెయిర్ను నిర్వహించింది. ఈ ప్రదర్శన యువ మేథస్సు సృాఎజనాత్మకత, ఆవిష్కరణలతో మేల్కొలిపే వేదికగా నిలిచింది.ఈ ఫెయిర్లో విద్యార్థులు తమ స్వంత పరిశోధనలతో రూపొందించిన మాయిశ్చర్ సెన్సార్ డ్రిప్ట్ ఇరిగేషన్ సిస్టమ్, ఎల్పిజి లీకేజ్ డిటెక్టర్, స్మార్ట్ పవర్ కంట్రోలర్, ఆధారిత మెడిసిన్ బాక్స్, మినీ రోబో, త్రీడీ ప్రింటింగ్ మెషిన్ వంటి అనేక ఆవిష్కరణలను ప్రదర్శించారు. మాల్ సందర్శకులు, విద్యార్థుల ప్రదర్శనలను ఉత్సాహంగా వీక్షించారు. విద్యార్థులు తమ ప్రాజెక్టుల వెనుక ఉన్న శాస్త్రీయ సూత్రాలను వివరించడంతో, చిన్నా పెద్దా అందరూ కొత్త విజ్ఞానాన్ని పొందే అవకాశం కలిగింది. ఇంటరాక్టివ్ ప్రదర్శనలు శాస్త్రాన్ని మరింత దగ్గరగా తీసుకురావడంలో సహాయపడ్డాయి.ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశంసిస్తూ, తరగతి గదులకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రాక్టికల్ లెర్నింగ్ కోసం ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అశోక డెవలపర్స్ అండ్ బిల్డర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. జైదీప్ రెడ్డి మాట్లాడుతూ, అభ్యాసం, ఆవిష్కరణలను ప్రోత్సహించడమే మా లక్ష్యం. ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా యువ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించుకునే అవకాశం లభించింది. ఇటువంటి కార్యక్రమాలను మేము ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాం అని తెలిపారు.ఈ విజ్ఞానోత్సవం ద్వారా విద్యార్థుల ఆవిష్కరణలతో పాటు, అశోక వన్ మాల్ సామాజిక బాధ్యతను నెరవేర్చుతూ, ప్రజల్లో శాస్త్రంపై ఆసక్తిని పెంచే వేదికగా మారింది.

## 'సురభి వారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో.. నిరాశ్రీత బాలలకు భోజన వితరణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరికి చెందిన 'సురభి వారధి ఫౌండేషన్' సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంబి ఆర్ కామేశ్వర రావు నేతృాఎత్వంలో శనివారం రాత్ర నిరాశ్రీత బాలలకు భోజన సదుపాయం కల్పించారు. రాణిగంజ్ సిటీ లైట్ హోటల్, ఆర్ పీ రోడ్డు సమీపంలోని ఫోరం ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ ఆశ్రమంలో ఉంటు న్న 50 మంది పిల్లలకి భోజనాలు పెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వర రావు మాట్లాడుతూ..మానవ సేవే మాధవ సేవ అన్నారు. పేదలకు సేవ చేయడంలోనే తమకు నిజమైన సంతృాఎప్తి లభిస్తుందని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ సొంత డబ్బులతో పాటు పలువురు దాతలు తమకు ఆర్థికంగా సహకరిస్తారని చెప్పారు. నేటి ఈ సేవా కార్యక్రమానికి అమెరికాకు చెందిన కే.శ్రీనివాస్ ఆర్థిక సహా యం అందచేశారని, వారి తల్లి కే.సత్యవతిసంస్మరణార్థం పిల్లలకు భోజన సదుపాయం కల్పించాలరని వెల్లడించారు. ప్రతి ఒక్కర ఆడాంబరాలకు పోయి, ఇష్టం వచ్చినట్లు డబ్బులు ఖర్చులు చేయకుండా , ఇలాంటి చిన్న చిన్న కార్యక్రమాలకు వెచ్చిస్తే పేదలకు ఉపయోగ పడి, సద్వినియోగం అవుతుందని అన్నారు.తమ సేవా సంస్థకు దాతలు ఆర్థిక సహాయం అందచేస్తే, అనాథ పిల్లలకి, వృాఎద్ధా శ్రమాలకి, మానసిక శారీరక దివ్యంగులకు, చికిత్సకు సరైన సదుపాయం లేనివారికి, చదువుకోవడానికి పుస్తకాలు అందిస్తామని కామేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణలో తమకు సహకారం అందించిన వెంకట్ రెడ్డి, రాములకు ధన్యవాదాలు తెలిపారు.

## పరామర్శ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బీజేపీ యువ నాయకుడు దోనేటి సత్యం ను పరామర్శించారు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయ లక్ష్మి సత్యం అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకొని శనివారం సాయంత్రం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ జవహర్ నగర్ లోని ఆయన నివాసానికి చేరుకొని పలకరించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా, బండారు విజయలక్ష్మి సత్యం అతని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చి, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. తన బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ, ఆమె అరగంట సేపు సత్యం కుటుంబ సభ్యులతో గడిపి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ పరామర్శలో ఆమె సమయాన్ని కేటాయించడం, ఒక నాయకురాలిగా ఆమె భావోద్వేగంతో కూడిన, బాధ్యతాయుతమైన దృాఎక్పథాన్ని చాటిచెప్పుతుంది.ఆమెతో పాటు పరామర్శకు వచ్చిన వారిలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ గౌడ్ , అడిక్ మెట్ మాజీ డివిజన్ ప్రెసిడెంట్ నరేష్, భోలక్ పుర్ నూతన డివిజన్ అధ్యక్షుడు రాజశేఖర్ , నాయకులూ రమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు .

## హయత్ నగర్ కోర్టులో బార్ అసోసియేషన్ హాల్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ కోర్టులో నూతనంగా ఏర్పాటు చేసిన బార్ అసోసియేషన్ హాల్ ను శనివారం హైకోర్టు జడ్జిలు విజయసేన్ రెడ్డి, నందికొండ నర్సింగ్‌రావు, శశిధర్‌రెడ్డి, రంగారెడ్డి అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి సామ్ కౌష్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బార్ అసోసియేషన్ హాల్‌ను ఏర్పాటు చేయడంపై సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో హయత్ నగర్ కోర్టు ఎగ్జిక్యూటీవ్ బీరెర్స్ ప్రెసిడెంట్ బొడ్డు భిక్షపతి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ అనుకూరి రవి, జనరల్ సెక్రెటరీ నందుటి సంతోష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసన తెలుపుతున్న రైతులకు మద్దతుగా నిలిచిన ఎంపీ ఈటల



కొంపల్లి మేజర్ న్యూస్ : దుండిగల్ గ్రామంలో రైతుల భూములను ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకున్న సందర్భంగా, నిరసన తెలుపుతున్న రైతులకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పక్షాన అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. గత 50 సంవత్సరాలుగా అదే జీవనాధారంగా మూడు తరాలు జీవిస్తు భూమితో ఎంతో అనుబంధం ఏర్పరచుకున్న రైతులు ఈరోజు అన్యాక్రాంతంగా ప్రభుత్వం ఎలాంటి పరిహారం ఇవ్వకుండా, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా దౌర్జన్యంగా లాక్కోవడం బీజేపీ పార్టీ తరవున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం డా ఎస్ మల్లారెడ్డి మాట్లాడుతూ బౌరంపేట్ లో 166 సర్వే నెంబర్ లో లావణ్య పట్టా ప్రస్తుతం దుండిగల్ పరిస్థితి ఎలాంటి నోటీసులు గాని పరిహారం గాని ఇవ్వకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్ రూమ్ కోసమని, డంపింగ్ యాడ్ కోసమని, మైనింగ్, గ్రేవియార్డ్, వాటర్ వర్క్ కోసం ఇట్ల ఒక్కొక్కరు ఒక్కొక్కరుగా అనేక మందిని ఖాళీ చేయించి బలవంతంగా లక్కోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు మద్ధతుగా జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్, మున్సిపాలిటీ అధ్యక్షులు పీసరి కృాఎష్ణారెడ్డి, కొంపల్లి మాజీ కౌన్సిలర్ రాజిరెడ్డి, గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, కార్పొరేటర్ మహేందర్, విజయలక్ష్మి, బీజేపీ నాయకులు ఆకుల మల్లేష్, ప్రభాకర్ రెడ్డి, భాను గౌడ్, శ్రీధర్, యువమోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల విజయ్, వెంకటేష్ నాయక్, యశ్వంత్, విష్ణు, అఖిల్ గ్రామ ప్రజలు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాటం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నిజాంపేట్ మేజర్ న్యూస్ :కార్మిక హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాటం చేస్తామని, కార్మికుల సంక్షేమమే తన ధ్యేయమని, కార్మికుల హక్కుల పరిరక్షణలో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం 130 సుభాష్ నగర్ డివిజన్ జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఆంధ్ర పాలిమర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు కంపెనీ యాజమాన్యానికి, కార్మికులకు మధ్య జరిగిన సమావేశానికి యూనియన్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై పర్మినెంట్ కార్మికుల న్యాయబద్ధ డిమాండ్ అయిన వేతన సవరణను చర్చించగా కార్మికుల వేతనాన్ని 5800 రూపాయల నుంచి 7600 రూపాయలకు పెంచుతూ కంపెనీ యాజమాన్యంతో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నూతన వేతన సవరణ ఫిబ్రవరి నెల నుంచి అమల్లోకి వచ్చిందని తెలియజేశారు. కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లపై సానుకూలంగా



స్పందించిన కంపెనీ యాజమాన్యానికి అభినందనలతో పాటు కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ఆర్ ఎం. సురేష్ బాబు, ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి. రసూల్, ఉపాధ్యక్షులు బిఎంసి రమేష్, సంయుక్త కార్యదర్శి టి. రవి కిరణ్, ఆర్గనైజర్ డి. జోగారావు, కోశాధికారి ఎన్. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్ విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీస్తాయి : కార్పొరేటర్ శ్రవణ్






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: 'సైన్స్ ఫెయిర్' కార్యక్రమాలు విద్యార్థులలో దాగివున్న నైపు ణ్యాలను, సృాఎజనాత్మకతను వెలికి తీస్తాయని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ అన్నారు. శనివారం మల్కాజిగిరి డివిజన్ పరిధి లోని పలు స్కూల్ లలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలకు ఆయన హజరైనారు. ఓల్డ్ నేరేడ్ మెట్ లోని ఎస్ ఆర్ డిజి స్కూల్, ఓల్డ్ మల్కాజిగిరి లోని గౌతమ్ మోడల్ స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న కార్పొరేటర్, విద్యార్థులతో ముచ్చటించి వారు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్ ను తిలకించి, ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా వాక్యూమ్ క్లీనింగ్స్ మోడల్స్, వాటర్ అలెర్ట్ సిస్టం, వాటర్ ప్యూ రిఫికేషన్ సిస్టం, అలాగే మనిషి రక్త నాళాలకు, గుండె కు సంబందించిన మోడల్స్ పై విద్యార్థులు చక్కటి ప్రదర్శన పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేయారు. తరగతి గదిలో వారు నేర్చుకున్నది కార్యరూపం దాలిస్తే విద్యార్థులలో ఆలోచన శక్తి, సంతోషం రెట్టింపు అవుతుందన్నారు. ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ముందుంటారన్నారు. ఇలాం టి కార్యక్రమాల నిర్వహణ వల్ల పిల్లలలో టీం వర్క్, నాయకత్వ లక్షణాలు వృాఎద్ధి చెందుతాయన్నారు. పిల్లలు ఈ డెమో మోడల్స్ ను మార్కెట్ కు అనుగుణంగా మార్చాలని ఆయన సూచించారు. ఈ కార్య క్రమాలలో తెలంగాణ, భారతీయ సంస్కృాఎతిని చాటే విధంగా ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, విద్య దేవి, భువన, వెంకట రమణ, లక్ష్మి, స్మిత, కీర్తి, బీజేపీ నాయకులు ఆకారం సాయిరాం, నందు యాదవ్, రవి, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లయోలాలో ఘనంగా విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన

▶▶ ఆకట్టుకున్న విధ్యార్ధుల నమూనాలు ▶▶ ప్రదర్శనను ప్రారంభించిన సి.ఐ శ్రీనివాస్ ▶▶ విధ్యార్ధులను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే లయోలా లక్ష్యం ▶▶ లయోలా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ రంగినేని వెంకట్‌రావు



వనస్థలిపురం, మేజర్‌న్యూస్:వనస్థలిపురంలోని లయోలా స్కూల్‌లో శనివారం విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. వనస్థలిపురం సి.ఐ శ్రీనివాస్, లయోలా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ లయోల వెంకట్‌రావులు హాజరై ప్రదర్శనను ప్రారంభించి విధ్యార్ధుల ప్రాజెక్టులను తిలకించి అభినందించారు. ఈ ప్రదర్శనలో నైట్రోజన్ సైకిల్, లెమన్ బ్యాటరీ, హ్యూమన్ హార్ట్, హెమోడయాలసిస్, హ్యూమన్ డైజెస్టివ్, లేజర్ లైట్ సిస్టమ్ తదితర ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సి.ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు విధ్యార్ధుల మేధో సంపత్తిని వెలికితీస్తాయని తెలిపారు. విధ్యార్ధులు శాస్త్ర, సాంకేతిక రంగాలలో రాణించి దేశం గర్వించే ఉత్తమ పౌరులుగా ఎదగాలని



ఆకాంక్షించారు. లయోలా విద్యా సంస్థల చైర్మన్ వెంకట్‌రావు మాట్లాడుతూ విద్యా రంగంలో లయోలా అంటేనే ఉత్తమ విద్య, ఉన్నత లక్ష్యాలకు నిదర్శనమని, లయోలాలో విద్య నభ్యసించిన ఎతో మంది విధ్యార్ధులు ఉన్నతులుగా ఎదిగారని గుర్తు చేశారు. విధ్యార్ధులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా లయోలా విద్యా సంస్థ ముందుకు సాగుతుందని తెలిపారు.

# ఎలైట్ ఎలివేటర్స్ విస్తరణ ఎక్స్ 300 , ఎక్స్300 ప్లస్ హోమ్ లిఫ్ట్స్ లాంచ్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రీమియం హోమ్ ఎలివేటర్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఎలైట్ ఎలివేటర్స్ సంస్థ, అత్యాధునిక ఎక్స్ 300 ఎక్స్ 300 ప్లస్ హోమ్ లిఫ్టను లాంచ్ చేసింది. హైదరాబాద్లో వీటి లైవ్ డెమో అందుబాటులో ఉండగా, కంపెనీ 2025 నాటికి అమెరికా మరియు కెనడా మార్కెట్లలోకి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎలైట్ ఎలివేటర్స్ తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని 2025 నాటికి ఏటా 3,000 యూనిట్లకు పెంచాలని, అలాగే 2030 నాటికి భారతీయ హోమ్ ఎలివేటర్ మార్కెట్ 8-9 శాతం వృాఎద్ధి చెందుతుందని అంచనా వేస్తోంది. ఈ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా, సంస్థ అధునాతన సాంకేతికత, లగ్జరీ, మరియు పర్యావరణ అనుకూలత కలిపిన కొత్త ఉత్పత్తులను తీసుకురావడంపై దృాఎష్టి పెట్టింది. ఎలైట్ ఎలివేటర్స్ ఎండి సీఈఓ విమల్ బాబు మాట్లాడుతూ, హోమ్ ఎలివేటర్ మార్కెట్లో విప్లవాత్మక మార్పుల దిశగా మేము పయనిస్తున్నాం. ఎక్స్ 300 , ఎక్స్ 300 ప్లస్ లిఫ్ట ద్వారా ప్రపంచంలోనే అత్యుత్తమ స్మార్ట్ లిఫ్ట్సు అందిస్తున్నాం. వినియోగదారులకు లగ్జరీ, సురక్షిత ప్రయాణ అనుభవాన్ని అందించడమే మా ప్రధాన లక్ష్యం. అని తెలిపారు. వేగం: సెకనుకు 1 మీటర్ వేగంతో, సాధారణ లిఫ్ట కంటే రెట్టింపు వేగం శబ్ద రహిత ప్రయాణం: గేర్లెస్ బెల్ట్ డ్రైవ్ టెక్నాలజీ మల్టీ-మోడ్ సిస్టమ్: స్పోర్ట్స్, కంఫర్ట్, ఎకో, పర్సనలైజ్డ్ మోడ్లు తక్కువ నిర్వహణ అధిక పనితీరు ఎక్స్300 ప్లస్ లిఫ్ట్: అనుకూలీకరించిన ఫ్లోర్ పేర్లు , స్క్రీన్ సేవర్ల బ్యాక్గ్రౌండ్ మ్యూజిక్, వాయిస్ అనౌన్స్మెంట్, ఫ్లోర్-రిస్ట్రిక్టెడ్ యాక్సెస్ కనెక్టివిటీతో రిమోట్ డయాగ్నస్టిక్స్ ,ఎర్రర్ నోటిఫికేషన్లు ఎలైట్ ఎలివేటర్స్ శక్తి-సమర్థవంతమైన డిజైన్లు, పర్యావరణ అనుకూల తయారీ, రీసైక్లింగ్ విధానాలు ద్వారా కార్బన్ ఫుట్ప్రింట్ తగ్గించేందుకు కృాఎషి చేస్తోంది. పునర్వినియోగపరచదగిన ప్యాకేజింగ్, గాజు నిర్మాణ మద్దతు వ్యవస్థ, అధిక నాణ్యత గల పదార్థాల వినియోగంతో, సంస్థ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంది. ఎక్స్ 300, ఎక్స్300 ప్లస్ లిఫ్టను హైదరాబాద్లోని బంజారా హిల్స్,ఆర్ ఎం కె ప్లాజా, రోడ్ నం. 12 వద్ద ప్రత్యక్షంగా వీక్షించవచ్చు. ఈ కొత్త ఆవిష్కరణల ద్వారా ఎలైట్ ఎలివేటర్స్, గృాఎహ లిఫ్ట్ మార్కెట్ను పునర్నిర్వచించడమే కాకుండా, గ్లోబల్ ప్రీమియం ఎలివేటర్ బ్రాండ్గా తమ స్థానాన్ని మరింత బలపరిచే దిశగా ముందుకెళ్తోంది.

# ఎంఆర్ఐఈటిలో ఐడియాథన్ ప్రోగ్రాం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : మైసమ్మ గోడలోని మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఐడియాథన్ ప్రోగ్రామ్ని శనివారం కళాశాల ప్రిన్సిపల్ డా. పి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐడియాలు లేకుంటే ఇన్స్పిరేషన్, రీసెర్చ్ లు ఉండవని, ఈ ఐడియాథన్ ని సస్టైనబుల్ గోల్స్ లోని థీమ్ ని ఆధారంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ ఐడియాథన్లో సుమారు 2500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ లు, హెచ్ఓడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

## ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో శనివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమీషనర్, వివిధ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో చేపట్టాల్సిన అభివృాఎద్ధి పనులపై సమీక్షించారు. అందుకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పలు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. నానాటికీ పెరుగుతున్న జనాభా ట్రాఫిక్ వాహనాల వినియోగం ప్రజా సౌకర్యాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా కృాఎషి చేయటం ద్వారా మరిన్ని సత్ఫలితాలు నమోదవుతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివసించే ప్రాంతంగా ఐటీ పరిశ్రమలకు వేదికగా ఉన్నందున సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృాఎద్ధి పనులను మరింతగా వేగవంతం చేయాలన్నారు. రహదారుల విస్తరణ, కూడళ్ల అభివృాఎద్ధి, డ్రైనేజీ సమస్యలు, రహదారులపై గుంతలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని , సమన్వయం లోపిస్తే ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయని పీఏసీ ఛైర్మన్ గాంధీ పేర్కొన్నారు. ప్రధాన రహదారులపై ఉన్న ఫుట్ పాత్ల ఆక్రమణలను తొలగించాలని,పాదచారుల భద్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని,చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృాఎదిని చేపట్టాలని సూచించారు. గంగారం హనుమాన్ దేవాలయం నుంచి అపర్ణ వరకు వంద ఫీట్ల రోడ్డు, శ్రీదేవీ థియేటర్ రహదారి విస్తరణ సహా లింక్ రహదారుల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. అభివృాఎద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరు కోసం సీఎం రేవంతడ్డి దృాఎష్టికి తీసుకెళతామని , అభివృాఎద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ఈ శంకర్ నాయక్, ఈఈ జికె దుర్గ ప్రసాద్, డీఈ ఆనంద్ , టౌన్ ప్లానింగ్ అధికారులు శేరిలింగంపల్లి జోన్ సిటీ ప్లానర్ శ్యామ్ కుమార్,డిప్యూటీ సిటీ ప్లానర్ తులసి రామ్, ఏసీపీ వేంకట రమణ, టిపిఎస్ లు రవీందర్, జిషాన్ ఎలక్ట్రిసిటీ స్ట్రీట్ లైట్స్ ఈఈ మల్లికార్జున్, డీఈ కవిత,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జనప్రియలో ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

## శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి సేవా కార్యక్రమాలు హర్షణీయం

### ఈశ్వరమ్మ యాదవ్, పి.వి. నర్సింహ్మారావు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ గోదా, పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి చింతల్కుంట వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. జనప్రియ హోమ్స్ కాలనీలోని శ్రీ వైష్ణవి జనప్రియ మహి ళా మండలి కమ్యూనిటీ హాల్ అండ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో అభినవ్ ఐ కేర్ అండ్ లేజర్ క్లినిక్ మేడిపల్లి వారిచే ఉచిత కన్సల్టేషన్ కంటి పరీక్షలు, అపూర్వ సెంటర్ ఫర్ మెటర్నిటీ కేర్ వారిచే మహిళలకు పాప్ స్మియర్స్ అండ్ మమ్మోగ్రఫి ఉచిత పరీక్షలు, గైనిక్ పరీక్షలు చేసి ఇన్ఫెర్టిలిటీ సలహాలు సూచనలు చేశారు. గ్లోబల్ ఆసుపత్రి, ఆపోలో ఫార్మసీ ఎల్బీనగర్ వారిచే ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్షలు, కొలెస్ట్రాల్ పరీక్షలు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని సీనియర్ నాయకురాలు, కర్మన్ఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయం మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, శ్రీ గోదా, పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ పి.వి. నర్సింహ్మారావు, శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి అధ్యక్షురాలు పి. జ్యోతిసాయిలు పాల్గొని ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని, మహిళా మండలి ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జాతీయ పండుగలు, సంప్రదాయ పండుగల సందర్భాలలో ప్రత్యేక కార్యకమాలు



నిర్వహించడంతో పాటు ఉచిత వైద్య శిబిరాలు, వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి తమ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి అధ్యక్షురాలు పి. జ్యోతి సాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవి జనప్రియ మహిళా మండలి అధ్యక్షురాలు పి. జ్యోతి సాయి, వైస్ ప్రసిడెంట్స్ కె. రమ, పి. రాజేశ్వరి, జనరల్ సెక్రటరీ డి. పద్మావతి, జాయింట్ సెక్రటరీలు యం. మమత, పి. విజయలక్ష్మి, ట్రెజరర్స్ యం. పద్మావతీ, కె. విజయలక్ష్మి, స్పోర్ట్స్ సెక్రటరీలు జయలక్ష్మి, సత్యవతి, కల్చరల్ సెక్రటరీలు పి. రమ, జి. వసుందర, సిహెచ్. పద్మ, కార్యవర్గ సభ్యులు దేవకి, బాగ్యలక్ష్మి, శశికళ, మంగళ, సావిత్రి, గోదాదేవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని తన ఛాంబర్లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా,రెవెన్యూ,పోలీస్,వైద్య,పోస్టల్ శాఖ అధికారులతోకల్సి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి,21వ తేదినుంచి ఏప్రిల్,4వ తేదివరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 58 సెంటర్లలో మొత్తం 77,701 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం 9.30 గంటలనుంచి మధ్యాహ్నం 3.30 గంటలవరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్లు,చీఫ్ సూపరింటెండెంట్లు,డిపార్టుమెంటల్ అధికారులను నియమించామన్నారు. పరీక్షల్లో విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని,ప్రశ్నా పత్రాలను పోలీస్ ఏస్కార్ట్తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష కేంద్రాలకు తరలించాలన్నారు. హైదరాబాద్లో ట్రాఫిక్ దృష్ట్యా ఏక్కడకూడా ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సి.సి. కెమెరాల పనితీరును ఏప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,అదనపు డి.సి.పి. రవీందర్రెడ్డి, విద్యుత్ శాఖ ఏ.డి.ఈ.ప్రార్థన,డిప్యూటీ ఆర్.ఎం. భీమ్రెడ్డి, పర్యవేక్షకులు జహురుద్దీన్,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్ను ఆవిష్కరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలంలోని మంచిరేవుల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున పోలీస్,యూనిఫామ్ సర్వీస్ పిల్లలకోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ పేరుతో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డి ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తోపాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులతోకల్సి ప్రత్యేకంగా రూపొందించిన బ్రోచర్,వెబ్సైట్ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ స్కూల్లో 50శాతం అడ్మిషన్స్ యూనిఫామ్ సర్వీస్కు చెందిన వారి పిల్లలకు రిజర్వు చేయబడతాయని,మిగిలిన 50శాతం పబ్లిక్కోసం కేటాయించినట్లు నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. ఫీజ్ వచ్చిన ర్యాంకుల ఆధారంగా ఉంటుందని, హోంగార్డ్ నుంచి ఏ.ఎస్.ఐ.వరకు , ఎస్.ఐ.నుంచి అదను ఎస్.పి.వరకు,,ఐ.పి.ఎస్.వరకు ఫీజు స్ట్రక్చర్ యూనిఫామ్ సర్వీస్ సిబ్బంది పిల్లలకు,ఓపెన్ కేటగిరి వారికి అందుబాటులో ఉండేలా రూపొందించారు. అనునిత్యం విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది తమ పిల్లల విద్యావసరాలపై దృష్టి సారించడంకాస్త ఇబ్బందికరంగా ఉండేది. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్రెడ్డి ప్రత్యేకంగా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్కు శంఖారావం పూరించారు. అందుకుగాను గత రెండు నెలల క్రితంనుంచే నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ నేతృత్వంలో అధికారుల బృందం ఎంతో కష్టపడి పర్మిషన్స్,లీజ్ డిడ్స్,ఎం.ఓ.యు.స్,సిబ్బంది నియామకం,ఇతర మౌళిక సదుపాయాలు పూర్తి చేశారు. ఇంకా కొన్ని పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మార్చి,31వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డిగారి చేతులమీదుగా యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ను ప్రారంభించేందుకు సంబంధిత అధికారులు పూర్తి సన్నాహాలు చేపడుతున్నారు

## జయదేవ్ రెస్టారెంట్ను ప్రారంభించిన పీఏసీ చైర్మన్,కార్పొరేటర్ రాగం





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జయదేవ్ రెస్టారెంట్ ను శనివారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, అమీన్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పాండురంగా రెడ్డిలు ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ను ఆడుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్న టాస్క్ఫోర్స్ సౌత్ ఈస్ట్ టీమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః టాస్క్ఫోర్స్ సౌత్ ఈస్ట్ టీమ్ పోలీసులు,ప్రత్యేకంగా గుడిమల్కాపూర్ పోలీసులతోకల్సి దాడులు నిర్వహించి, క్రికెట్ బెట్టింగ్కు పాల్పడుతున్న ఓ ప్రధాన బూకీని,ఓ పంటర్ను అదుపులోకి తీసుకుని,వారివద్దనుంచి రూ. 18వేల నగదు,ఓ ల్యాప్ట్యాప్,మూడు సెల్పోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....మెహిదీపట్నంకు చెందిన ముజీబ్ జాంగీర్ ఖాన్ ,మహ్మద్ ముజ్తబలుకల్సి క్రికెట్ బెట్టింగ్ను నిర్వహిస్తున్న తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, గుడిమల్కాపూర్ పోలీసులతోకల్సి దాడిచేసి,ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసును ఇన్స్పెక్టర్ ఎస్. సైదులు,ఎస్.ఐ.లు పి.సాయిరామ్,ఎస్.కె. కవిఉద్దీన్,పి.సి. ఎం. మధు,శ్రీకాంత్ తోపాటు గుడిమల్కాపూర్ పోలీసులు పాల్గొన్నారు.